నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
సోమవారం | అక్టోబర్16, 2023 | www.navatelangana.com

యూత్ కాంగ్రెస్ నల్లగొండ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కిషోర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా 33 వ వార్డుకు చెందిన పేర్ల కిషోర్‌ను నియమించారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజులు నూతనంగా నియమించిన పేర్ల కిషోర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుమ్ముల మోహన్‌రెడ్డి మాట్లాడారు. యూత్ కాంగ్రెస్ నాయకులంతా బాధ్యతగా పనిచేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడి కార్తీక్, చింత వంశీ, మనిమద్దే సాయిరాం, శ్రీధర్, హరిశంకర్, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీ 5వ వార్డులో మహిళల ఆహ్వానం మేరకు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎంసీ. కోటిరెడ్డి పాల్గొన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా... ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడారు. తీరక పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం ఎంపీపీ భగవాన్‌నాయక్, స్థానిక వార్డు కౌన్సిలర్ రమేష్ జి, ఆరో వార్డు కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రమ్, కౌన్సిలర్లు ఆర్‌కే(ఈర్ల రామకృష్ణ), మోహన్‌నాయక్, మంగ్తా నాయక్, కేకే తండా సర్పంచ్ శంకర్ నాయక్, గేమ్యానాయక్ తండ సర్పంచ్ నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలపై ఫిర్యాదుకు సీ-విజిల్ యాప్

- సాంకేతికత దన్నుగా కోడ్ ఉల్లంఘనలపై నిఘా
- వంద నిమిషాల్లోనే పరిష్కారం
- వేగంగా చర్యలు తీసుకుంటాం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోందని, అక్రమాలపై సీ-విజిల్ యాప్‌కు ఫిర్యాదులు చేయాలని అందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కర్ణన్ ఆదివారం వెల్లడించారు. ఎన్నికల వేళ జరిగే అక్రమాలను పౌరులు ఎప్పటికప్పుడు సీవిజిల్ యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయవచ్చు. ఎవరైనా కోడ్‌ను ఉల్లంఘించినా కూడా ఆ ఘటనలను ఈయాప్‌ద్వారా తెలియజేయవచ్చు. ఆయా పార్టీల అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు వంటి వివరాలను నేరుగా 'సీ-విజిల్' యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. అలాగే లౌడ్‌స్పీకర్లు వాడినా, మతాలు, కులాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, పర్మిషన్ లేకుండా ఎన్నికల ర్యాలీలు నిర్వహించినా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఈ యాప్‌ను గూగుల్, యాపిల్ ప్లే స్టోర్ల నుంచి డౌన్‌లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న అక్రమాలను పొందుపరచవచ్చు. ఈ యాప్‌ను ఇప్పటికే పది లక్షల మంది పౌరులు డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై పది నిమిషాల వ్యవధిలోనే సంబంధిత అధికారులు అక్కడికి వచ్చి తగిన చర్యలు తీసుకుంటారు. ఈ చర్యల ద్వారా ప్రజల్లో, వ్యవస్థలో జవాబుదారీతనం పెరుగుతుందని ఎన్నికల కమిషన్ భావిస్తున్నది.

వంద నిమిషాల్లోనే... పరిష్కారం

స్మార్ట్‌ఫోన్‌లో గుగూల్ ప్లే స్టోర్ నుంచి సీ-విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అందులో వివరానుల నమోదు చేసుకోవాలి. ఎక్కడైతే ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిందో దానికి సంబంధించిన ఫొటో లేదా వీడియో తీసి దాన్ని యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో నాయకులతో కూడిన ఫ్లెక్సీలు, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజాప్రతినిధుల ఫొటోలు, ఇలాంటి కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే వాటిని యాప్‌లో ఒక్క క్లిక్‌తో అప్‌లోడ్ చేయొచ్చు. సీ-విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసిన ఫిర్యాదులను ఎన్నికల సంఘం వెంటనే పరిశీలిస్తుంది. వంద నిమిషాల్లోనే చర్యలకు పూనుకుంటుంది. యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నంబర్లను ఈసీ గోప్యంగా ఉంచుతుంది.

వేగంగా చర్యలు తీసుకుంటాం...

ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే విధానంపై ప్రజలకు, అధికార యంత్రాగం అవగాహన కల్పిస్తుంది. ఈ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదుపై వెంటనే చర్యలు తీసుకుంటాం. ఎన్నికల అక్రమాలపై సీ-విజిల్ యాప్‌తోపాటు 1950 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి కూడా ఫిర్యాదు చేయొచ్చు.

నిరుద్యోగులను మోసగించిన బీఆర్ఎస్‌ను ఓడించాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి బుద్ధి చెప్పాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ అమరవీరుల స్మారక భవనంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) మిర్యాలగూడ పట్టణ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనలో విఫలమైందన్నారు. కేవలం ఎన్నికల్లో ఓటు బ్యాంకు కోసం యువతను రాజకీయాలకు వాడుకుంటుందన్నారు. గ్రూప్-1, గ్రూప్-2 ఎగ్జామ్స్ వాయిదాల పర్వంగా మారిందన్నారు. ఉద్యోగాలు కల్పించకపోవడం వలన ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 35 లక్షల మంది యువతీ, యువకులు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. గత ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికీ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. సీఎం కేసీఆర్‌కు నిరుద్యోగ యువతపైన చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే నిరుద్యోగ భృతి ఇవ్వాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులుగా వదూద్, పల్లా బిక్షంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 21 మందితో పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, వదూద్, పల్లా బిక్షం, జిల్లా, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-చండూరు

స్థానిక డాన్ బోస్కో కళాశాలలో 1993-95 బ్యాచ్ గల ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు స్మరించుకున్నారు. అనంతరం అధ్యాపకులను జూనియర్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ జోసెఫ్, అధ్యాపకులు కస్వరాజ్ , రవికుమార్ ఏష్బా, ప్రజెంట్ ప్రిన్సిపాల్ బాలశౌరిరెడ్డిలను శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌ను ఓడించాలి

నవతెలంగాణ-దేవరకొండ

విద్యార్థులను, నిరుద్యోగులను విస్మరించిన బీఆర్ఎస్‌ను రానున్న ఎన్నికల్లో ఓడించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో ఏఐఎస్ఎఫ్ డివిజన్ సమితి సమావేశం మాట్లాడారు. విద్యార్థులను చైతన్య పరచడం కోసం ఈనెల 17, 18, 19 తేదీలలో హనుమకొండలో రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సూరిగి వినయ్, బొడ్డుపల్లి అర్జున్, ఎనిమల సాయి, వట్టెపు శివకుమార్, అరవింద్, మహేష్, మధు, రాహుల్, సాయి, రియాజ్, గణేష్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఫామ్ అందుకున్న కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బీఆర్ఎస్ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్నారు. నేడు ఉదయం పానగల్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాల అనంతరం ప్రచార యాత్రను ప్రారంభించనున్నారు.

బీఎస్పీ మండలప్రధాన కార్యదర్శిగా చిలకరాజు శివజేమ్స్

నవతెలంగాణ-చండూరు

చండూర్ మండల బహుజన్ సమాజ్ పార్టీ మండల కమిటీ ప్రధాన కార్యదర్శిగా చిలకరాజు శివజేమ్స్ ఆదివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదివారం ఆందోజ్ శంకరాచారి నియామక పత్రం అందించారు. దోనిపాముల గ్రామం రజక సామాజిక వర్గానికి చెందిన శివ తన బాధ్యతను విధిగా నిర్వహించి బీఎస్పీ బలోపేతం చేసేందుకు కృషి చెస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ అధ్యక్షులు గండు నాగేంద్రబాబు, చండూరు మండలం అధ్యక్షులు నేరెళ్ల ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద రూ.3 కోట్లు పట్టివేత

నవతెలంగాణ-దామరచర్ల



మండలంలోని వాడపల్లి సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద ఆదివారం రూ.3 కోట్ల నగదు పట్టుబడింది. వాడపల్లి ఎస్సై రవి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన విఠల్ కుమార్ భాయ్, రితేష్ భాయ్‌లు కారులో చెన్నై వెళ్తుండగా వాదపల్లి చెక్ పోస్ట్ వద్ద కారును తనిఖీ చేశారు. కారులో రూ.3 కోట్ల నగదును గుర్తించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎలాంటి పత్రాలు లేని కారణంగా ఆ నగదును సీజ్ చేసి నల్లగొండకు తరలించినట్లు తెలిపారు.

రూ.6 లక్షల నగదు పట్టివేత

మర్రిగూడ : మర్రిగూడ మండలం సరంపేట జంక్షన్ వద్ద ఆదివారం వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా 6 లక్షల రూపాయల నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై కే.రంగారెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం సరంపేట జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో టాటా ఏసీ ఆటోలో వెళ్తున్న మండల వెంకన్న, కిలారి రామలింగయ్య అనే ఇద్దరు వ్యక్తుల నుండి సరైన ఆధారాలు లేని కారణంగా ఆరు లక్షల రూపాయలు నగదును స్వాధీనం చేసుకోని సీజ్ చేసి ఇరువురిపై కేసు నమోదు చేశామన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం 50,000 కంటే ఎక్కువ మొత్తంలో నగదును తీసుకెళ్తే సరైన ఆధారాలు చూపాలన్నారు.

పలువురు కౌన్సిలర్లు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు గోధుమగడ్డ పద్మ జలంధర్‌రెడ్డి జమాండ్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రులు బీఆర్ఎస్‌లో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. చిరుమర్తి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పని చేయాలని సూచించారు . బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మండల అధ్యక్షుడు కందాటి రమేష్‌రెడ్డి, సీనియర్ నాయకులు కందాటి సత్తిరెడ్డి, పట్టణ ఉపాధ్యకులు చెరుకు సాయిరాం, గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు పబ్బు జగదీష్ గౌడ్, మండల నాయకులు రావుల మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లేష్,ఉరుమడ్ల గ్రామశాఖ అధ్యక్షులు నరేష్, ఎన్ ఎస్‌యూఐ మండల అధ్యక్షులు బాలకృష్ణ, సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, లింగారెడ్డి, సత్యనారాయణ, విజయ భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, వెంకట్‌రెడ్డి, జాన్‌రెడ్డి తదితులున్నారు.

కల్లుగీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమించాలి

- సంఘం జిల్లా కార్యదర్శి చౌగోని సీతారాములు

నవతెలంగాణ-నకిరేకల్



కలుగీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమించాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగొనీ సీతారాములు పిలుపునిచ్చారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత పదేళ్లుగా గీత కార్మికులకు అన్యాయం జరిగిందని, వారికి గీత బంధు ప్రకటిస్తామని నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. గీతా కార్మికుల సమస్యలను పరిష్కరించలేని బీఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కల్లుగీత కార్మిక సంఘం ఏర్పాటై 66 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అక్టోబర్ 19 నుండి 31 వరకు వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా 19వ తేదీన అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణలు చేయాలని కోరారు. ఈనెల 28న మిర్యాలగూడలోని టిఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించే వార్షికోత్సవ మహాసభలు జయప్రద చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘంజిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, ఉపాధ్యక్షులుఉప్పల గోపాల్, కొప్పు అంజయ్యగౌడ్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిలు జెర్రిపోతుల ధనంజయగౌడ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ భూపతి శ్రీనివాస్, కర్నాటి లక్ష్మయ్య, తండు నరసింహ, గుండగోని శ్రీనివాస్, గుడ గుంట్ల బుచ్చి రాములు పాల్గొన్నారు.

'ముదిరాజులకు టికెట్ ఇవ్వకపోతే ఎమ్మెల్యే అభ్యర్థిని ఓడిస్తాం'



నవతెలంగాణ-చండూర్

మునుగోడు నియోజకవర్గంలో ముదిరాజ్లకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోతే ఎమ్మెల్యే అభ్యర్థిని చిత్తుగా ఓడిస్తామని మునుగోడు ముదిరాజుల రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ హెచ్చరించారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని బీఆర్సీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మునుగోడు ముదిరాజుల ఆత్మగౌరవసభలో పాల్గొని మాట్లాడారు. మునుగోడు టికెట్ విషయంలో పునరాలోచించాలన్నారు. ఉప ఎన్నికల్లో వంద ఎమ్మెల్యేలు, 14 మంది మంత్రులు ప్రచారం చేస్తేనే కేవలం పది వేల ఓట్లతో బయటపడ్డామన్నారు. మునుగోడు నియోజకవర్గంలో 33 వేల పైగాకు ఓటర్లు ఉన్నారని తెలిపారు. విద్యాపరంగా, ఆర్థికంగా, రాజకీయంగా ముదిరాజ్‌లు ఎదగాలన్నారు. అనేకసార్లు బీఆర్ఎస్ అధిష్టానానికి మునుగోడు నియోజకవర్గంలో ముదిరాజులకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరిన అధిష్టానం పట్టించుకోకుండా, ఓడిపోయే ఎమ్మెల్యే అభ్యర్థికి టికెట్ ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. 119 వర్గాలలో ఒక్క ముదిరాజ్ బిడ్డకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని, రాబోయే రోజుల్లో ముదిరాజులంతా ఐక్యతగా ఉండి ఎన్నికల్లో ముదిరాజుల ఐక్యత సత్తా ఏంటో చూపించాలన్నారు.

బిత్తిరి సత్తి... అలియాస్ కావలి రవికుమార్...

నల్లగొండ అంటే నల్లగుండు అనుకున్నా గుండు కాదు మందుగుండు ఇది, మందుగుండుతో రజాకార్లకు ఎదురొడ్డిన గడ్డ ఇది అన్నారు. నల్లగొండ జిల్లా పోరాటాలకు పురిటి గడ్డ అని కమెడియన్, నటుడు బిత్తిరి సత్తి అన్నారు. చాకలి ఐలమ్మ సర్దార్ సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య పోరాటాల యోధుల స్ఫూర్తి తోటి ముందుకు సాగాలని నియోజకవర్గ ముదిరాజులకు పిలుపునిచ్చారు. ఆ స్ఫూర్తి తో మునుగోడు గడ్డపై నారా బోయిన రవి , ముదిరాజ్ ల అభ్యర్థిని గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. ట్రోల్ చేసే వాళ్ళకి చెబుతున్న, పదవులు రాగ్గానే పెదవుల మూత పడొద్దు. వృత్తి లో ఉన్న బాధలను అసెంబ్లీ లో వినిపించాలి అంటే ఐక్యంగా పోరాడాలి అని అన్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన తర్వాత శిలా పలకలాపై మన పేర్లు ఉండాలన్నారు. మనమంతా కలిస్తే నల్లగొండ కాదు ట్యాంక్ బ్యాండ్ కాడ ఉంటామన్నారు. హైదరాబాద్‌లో రిక్షా తొక్కడం మానేసి ఆటోరిక్షాలు ఇప్పించిన ఘనత మేయర్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు జెడ్పీటీసీ నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్, కావలి ఆంజనేయులు, బొమ్మరబోయిన ప్రేమలత సైదులు, రాజు, వెలుగు రవి, బొల్లం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితమే అవినీతి ప్రిన్సిపాల్ సస్పెండ్

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



గురుకులంలో సీటు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసిన మిర్యాలగూడ గిరిజన బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శారదను సస్పెండ్ చేయడం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం పోరాట ఫలితమేనని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అడవిదేవులపల్లి మండలం మొలకచర్ల గ్రామానికి చెందిన గిరిజనుడు కరెంటోత్ స్వామి తన కుమార్తె అక్షరను తుంగతుర్తి పాఠశాల నుండి మిర్యాలగూడ పాఠశాలకు బదిలీపై సీటు ఇవ్వాలంటూ కోరగా, సదర్ ప్రిన్సిపాల్ శారద, మరో కాంట్రాక్ట్ టీచర్‌ను మధ్యవర్తిగా ఉంచి 33 వేల రూపాయలు లంచంగా ఇవ్వాలంటూ డిమాండ్ చేయడంతో ఈ విషయాన్ని బాధితులతో కలిసి తమ సంఘం గురుకులాల ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఫిర్యాదు చేయడంతో తక్షణమే స్పందించిన ఆయన గురుకులంలో విచారణ చేపట్టి బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకున్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. అవినీతి అధికారులపై ఎస్ఎఫ్ఐ సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని శంకర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, కుర్ర సైదా, వీరన్న నాయక్, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

చీమ దూరేందుకు కూడా ఛాన్సివ్వం

- అడుగడుగునా తనిఖీలు
- వాడపల్లిలో రూ.3.04 కోట్లు, రూ.18 లక్షల విలువ గల ఒక కియా కార్ సీజ్
- ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం అంతర్-రాష్ట్ర చెక్ పోస్టలను ఏర్పాటు చేసి అడుగడుగునా తనిఖీలు, క్షణక్షణం అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రభావితం చేసే నగదు, మద్యం, మాదకద్రవ్యాలు అక్రమ రవాణాను అరికట్టడానికి ఈనెల ఆరవ తేదీ నుండి నల్లగొండ జిల్లాలో మూడు అంతర్-రాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి 24 గంటలు ముమ్మర తనిఖీలు చేస్తున్నామనిని ఎస్పీ అపూర్వరావు తెలిపారు. ఆదివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాడుగులపల్లి టోల్గేట్ వద్ద పట్టుబడ్డ నగదు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 5.30 గంటలకు మాడుగులపల్లి టోల్ గేట్ వద్ద ఎస్ఐ, సిబ్బంది వాహన తనిఖీలు చేస్తుండగా ఒక తెలుపు రంగు వాహనం ఆపకుండా వెళ్ళగా ఇదే విషయాన్ని మాడుగులపల్లి పోలీసులు రాత్రిపూట విధులు నిర్వహిస్తున్న మిర్యాలగూడ డీఎస్పీని అప్రమత్తం చేశారు. మిర్యాలగూడ డీఎస్పీ 2 టౌన్ ఇన్స్‌పెక్టర్ నరసింహరావుని అప్రమత్తం చేయగా వారు ఈదులుగూడ సిగ్నల్ వద్ద ఆపడానికి ప్రయత్నిచగా సదరు వెహికిల్ ఆపకుండా వెళ్ళగా వాడపల్లిలోని అంతర్రాష్ట్ర, ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టును మళ్లీ అప్రమత్తం చేశారని తెలిపారు. అక్కడ ఎస్ఐలు రవికుమార్, క్రాంతికుమార్ బృందాలు బారికేడ్‌లు వేసి వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండగా వారిని విచారించి వాహనాన్ని తనిఖీ చేయగా వాహనంలోని సీట్ క్రింది బాగంలో రహస్య గదులు తయారు చేసుకొని అందులో రూ.3.04 కోట్లు అక్రమంగా డబ్బు దాచినట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్లు నరసింహారావు, సత్యనారాయణ, ఎస్ఐలు రవికుమార్, క్రాంతికుమార్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

అనుమానితుల వివరాలు...

విపుల్ కుమార్‌భాయ్ (46), వృత్తి డ్రైవర్, రెసిడెన్షియల్ ముషీరాబాద్, అమ్దాబాద్, గుజరాత్. అదేవిధంగా అమర్‌సిన్హ్ జాలా(52), వృత్తి డ్రైవర్, రెసిడెన్షియల్ మహేసేన, గుజరాత్. ఈ నిందితులపై ర్యాష్ డ్రైవింగ్, హైవేపై ప్రయాణీకుడికి ప్రమాదం కలిగించడం, తనిఖీ చేసే పోలీసు అధికారికి విధేయత చూపకపోవడం, వాహనం రూపం మార్చి ప్రత్యేకమైన చాంబర్ యేర్పాటు చేసినందుకు అండర్ సెక్షన్ 336 ఐపీసీ, ఎంవీ యాక్ట్ 179, 52/177 మరియు 102 సీఆర్‌పీసీ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ నేపద్యంలో జిల్లా పోలీసు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 7.39 కోట్ల నగదు, 40 లక్షల విలువగల మద్యం, 1.71 కోట్ల విలువ గల గంజాయి,80 లక్షల విలువ గల గోల్డ్ పట్టుబడినట్లు తెలిపారు.

యువతకు అబ్దుల్ కలాం ఆదర్శప్రాయుడు

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేటి యువతకు మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ ఆదర్శప్రాయుడని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్ అన్నారు. కలామ్ జయంతి సందర్భంగా స్థానిక అమరవీరుల స్థూపం వద్ద కలామ్ చిత్రపటానికి పూలాదండ వేసి నివాళు లర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సమాజిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరాజు జయరాజు, ఎంఆర్పిఎస్ సాగర్ నియోజక వర్గ అధ్యక్షులు మాడుపు శ్రీనివాస్, రజక సంఘం ప్రధాన కార్యదర్శి సుధాకర్, కుమ్మరి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మల్లికంటి వెంకటయ్య, నగారా భాస్కర్, కొటేష్, రాంనరేష్, రాంబాబు, వినోద్, సందీప్, తిరుపతయ్య ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల పట్ల హర్షం

నవతెలంగాణ-నకిరేకల్

బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ నకిరేకల్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందాలని కోరుతూ పట్టణంలోని అన్ని దేవాలయాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడాలేని విధంగా బీఆర్ఎస్ మేనిఫెస్టో

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ రాష్ట్రంలో 2023 నవంబర్ 30 జరగనున్న ఎన్నికల దృష్ట్యా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో దేశంలో ఎక్కడ లేని విధంగా ఉన్నదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వందకు వంద శాతం రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి కేసీఆర్ సీఎం అవుతారని దీమా వ్యక్తం చేశారు.

తాళం వేసిన ఇంటిని కొల్లగొట్టిన దొంగలు

- సుమారు రూ.3లక్షల విలువైన సామాను దోపిడీ
- చాకచక్యంగా దొంగలను పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఇంటికి తాళం వేసిన కుటుంబం అమెరికా పర్యటనకు వెళ్ళింది. ఇదే అదునుగా భావించిన దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి... దర్జాగా ఓ గూడ్స్ వాహనం పెట్టి ఇంటిలోని సుమారు 3లక్షల విలువైన సామాను దోచుకు పోయారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు చాకచక్యంగా దర్యాప్తు మొదలుపెట్టి ఆరా తీస్తుండగా... దోచుకున్న సొత్తును విక్రయించేందుకు వెళ్తున్న దొంగలు పోలీసులకు పట్టుబడ్డ సంఘటన ఆదివారం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మిర్యాలగూడ డీఎస్పీ కే. వెంకటగిరి ఆదివారం నిందితులను మీడియా ఎదుట హాజరు పరిచి, వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ మండల పరిధిలోని అవంతిపురంలో ఉంటున్న అమర వెంకటరావు ప్రకాష్ రెసిడెన్షియల్ స్కూల్లో అకౌంటెంట్‌గా పనిచేస్తుంటారు. కొద్దిరోజుల క్రితం ఆయన కుటుంబంతో సహా అమెరికా పర్యటనకు వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండటం గమనించిన దొంగలునర్సింగ్ గంగాధర్, కుంచం ప్రశాంత్, పట్టేటి హేమంత్ కుమార్, ఈర్ల మల్లేష్, పాతకోటి బుచ్చిబాబులు ఈనెల 10వ తేదీ రాత్రి సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి తమ వెంట తెచ్చుకున్న అశోక్ లేలాండ్ గూడ్స్ వెహికల్‌లో వెంకట్రావు ఇంటిలోని 2 ఫ్రిజ్‌లు, టీవీ, కంప్యూటర్, వాషింగ్ మిషన్, ఎలక్ట్రికల్ ఓవెన్, గీజర్, పట్టు చీరలు, సెల్ ఫోన్, వెండి దీపపు కుందులు సహా మొత్తం సామాను దర్జాగా తరలించారు. తీసుకుపోయిన సామాన్లు నేరేడుచర్లలో ఓ ఇంటిలో భద్రపరిచారు. వెంకట్రావు బంధువుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు రూరల్ ఎస్ఐ నరసింహులు ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి సీసీ కెమెరాలో నమోదైన దృశ్యాలు, వాహనంలో తరలించుకు పోయిన గుర్తులు ఆధారంగా కేసును చేదిస్తున్న సమయంలోనే దోచుకున్న సామాను విక్రయించి సొమ్ము చేసుకునేందుకు నిందితులు తిరిగి అదే వాహనంలో నేరేడుచర్ల నుండి మిర్యాలగూడ వైపు వస్తుండగా అలగడప వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న రూరల్ పోలీసులు వాహనాన్ని, నిందితులను పట్టుకొని స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడి నిందితులు ముఠాగా ఏర్పడి దొంగతనాలు చేస్తున్నారని, వీరిపై గతంలో కేసులు ఉన్నట్లు డిఎస్పీ తెలిపారు. కేసును చాకచక్యంగా ఛేదించిన రూరల్ ఎస్సై నరసింహులు, సిఐ సత్యనారాయణ, కానిస్టేబుల్ బీ. శ్రీనివాసులను జిల్లా ఎస్పీ అపూర్వరావ్ అభినందించినట్లు ఆయన తెలిపారు. డిఎస్పీ వెంకటగిరి అభినందించి, ప్రోత్సాహకంగా నగదు అందజేశారు.

చింతపల్లిని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలాన్ని కరువు ప్రాంత మండలంగా ప్రకటించాలని బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి మాట్లాడారు. చింతపల్లి మండల కేంద్రంలో వర్షపాతం తక్కువ నమోదు అయినప్పటికీ చింతపల్లి మండల కేంద్రాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. చింతపల్లి మండలంలోని అన్ని బ్యాంకులలో 90 శాతం రుణమాఫీ వస్తే పంజాబ్ నేషనల్ బ్యాంకులో మాత్రం ఎందుకు రుణమాఫీ వర్తించదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రుణమాఫీ వర్తించిన రైతులను వివరాలు కోరాలని పేర్కొన్నారు.

పిట్టల శ్రీకాంత్ మృతి చాలా బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల రాములు కుమారుడు పిట్టల శ్రీకాంత్ కొద్దికాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ..ఆదివారం మరణించారు. విషయం స్థానిక నాయకుల ద్వారా తేలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు కేతావత్ భీల్యా నాయక్ ఆయన నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యాని నింపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ ఈరటి పద్మశేఖర్‌యాదవ్, ముద్దం జోగయ్యగౌడ్, కోప్పుల యాదయ్య, గోవర్ధన్‌రెడ్డి, చాకలి వేంకటేష్, ఈరటి చిన్న శేఖర్, చంద్రయ్య, మేగుతాల శంకర్, జైపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ టీంకు తిమ్మాపురం విద్యార్థినులు ఎంపిక

నవతెలంగాణ-అర్వపల్లి

మండలపరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు దోమల రేష్మ,వేములకొండ సుప్రియలు రాష్ట్రస్థాయి వాలీబాల్ టీంకు ఎంపికయ్యారు.శనివారం జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా పోటీలలో వారు ఇరువురు రాష్ట్రస్థాయి నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లోడింగి సైదులు తెలిపారు.త్వరలో రాష్ట్రస్థాయిలో జరగనున్న వాలీబాల్ పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా తరపున వీరివురు ఆడనునున్నారు. రాష్ట్రస్థాయిలో ఆడనున్న వీరిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది.



సోషల్ ఆడిట్

నవతెలంగాణ-మోతె

గ్రామాలలో 1.01.2021 సంవత్సరం నుండి మార్చి 2023 సంవత్సరాల కాలంలో ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ బృందం తనిఖీలు నిర్వహిస్తుంది.ఆదివారం మండలపరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డులో ఆ ఏడాది కాలంలో జరిగిన నర్సరీ, ఫీడర్ ఛానల్ కాలువలు పూడికతీత, సెగ్రిగేషన షెడ్లు, స్మశానవాటికల గురించి తనిఖీలు నిర్వహించింది.ఈ కార్యక్రమంలో డీఆర్పీ నరేశ్, బృంద సభ్యులు కందిబండ ఆనంద్, బి.మహేష్ పాల్గొన్నారు.



తల్లిదండ్రుల త్యాగం ఎనలేనిది

- విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

తమ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తల్లిదండ్రులు చేసే త్యాగం ఎనలేనిదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని హనుమతండా వాసం జగ్రామ్‌తండాలో సింగరేణి కాలరీస్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పంతులా నాయక్, బీఆర్ఎస్ నాయకులు కర్నాకర్ తల్లిదండ్రులు ధరావత్ నంద్యానాయక్ - పింప్లి దంపతుల విగ్రహావిష్కరణ చేసి మాట్లాడారు. ఊరికి దూరంగా అనాగరికంగా ఉండే ఆరోజుల్లో నాలుగు దశాబ్దాల కింద తమ సంతానానికి విద్యను అందించేందుకు పింప్లీ చేసిన కృషిని తెలుసుకొని కొనియాడారు. రోడ్డు సౌకర్యం లేని తండాలో జీవనం సాగిస్తూ కూలీ నాలీ చేసుకుంటూనే ప్రభుత్వ పాఠశాల విద్య కోసం తమ పిల్లలను ఎత్తుకొని కిలోమీటర్ల దూరం నడిచి వచ్చిన తీరు మరువలేనిదన్నారు. వారి ఆశయ సాధనకు పేద వర్గాల్లో ఉన్న విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాంనాయక్, కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్‌టాక్స్ లావుడ్య, జీవన్‌లాల్‌నాయక్, సింగరేణి డైరెక్టర్ బలరాంనాయక్, సోషల్ వెల్ఫేర్ అడిషనల్ సెక్రెటరీ హనుమంతునాయక్, అడిషనల్ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ హరికిషన్‌నాయక్, జెడ్పీటీసీలు జీడిభిక్షం, సంజీవ్‌నాయక్, వైస్ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌నాయక్ తదితరులు





ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ఇటీవల ట్రాక్టర్ మీది నుండి జారిపడి అకాల మరణం చెందిన చీమల కుమార్ కుటుంబానికి రూ.60 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన కుమార్‌కు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నందున ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు వేల్పుల లింగయ్య, ప్రధాన కార్యదర్శి పత్తేపురం పరుశరాములు, ఉపాధ్యక్షుడు వడకాల శ్రీకాంత్, వేల్పుల స్వామి, భీరం విజయ్ కృష్ణారెడ్డి, మరియు యూనియన్ సభ్యులు ఫతేపురం వెంకన్న, వంగాల నరేష్, ఓర్సు యాదగిరి, వర్రె రాజు, చిర్రబోయిన స్వామి, బేతు గణేష్, బండి నవీన్, చిన్న లింగయ్య, విష్ణు, కటుకూరి సత్తి, చిన్నారెడ్డి, సల్ల లింగయ్య, నరేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి రద్దు

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా అధికారులు వారికి కేటాయించిన విధులలో పూర్తిగా నిమగ్నమై ఉన్నందున నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని పేర్కొన్నారు.

పనిచేయని ఎస్బీఐ నెట్ బ్యాంకింగ్

- ఖాతాదారులకు నరకం

నవతెలంగాణ-తిరుమలగిరి

దేశంలోనే నెంబర్‌వన్ బ్యాంకుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థ, అందులో ఉన్న ఖాతాదారులకు శనివారం ఉదయం నుండి రాత్రి వరకు నరకం చూపించిందని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తిరుమలగిరితో పాటు వివిధ మండలాలు ప్రజలు అత్యధికంగా ఖాతాలు ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. శనివారం నుండి దసరా పండుగ సందర్భంగా సెలవులు ఉండడంతో విద్యార్థులు, ఉద్యోగస్తులు, చిరు వ్యాపారులంతా పట్టణంలోని దుకాణాల్లో సరుకులు,దుస్తులు కొనేందుకు భారీగా తరలివెళ్లారు. సరుకులు కొన్న తర్వాత చాలావరకు ఫోన్ పే నెట్ బ్యాంకింగ్ ఆన్లైన్ ద్వారా పేమెంట్ చేసే విధానం ప్రస్తుతం కొనసాగుతుంది.అయితే ఖాతాదారులు వేల మంది శనివారం ఉదయం నుండి రాత్రి వరకు ఫోన్ పే నెట్ బ్యాంకింగ్ ఆన్లైన్ సేవలు పనిచేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఖాతాదారులు చెప్తున్నారు.నెట్ బ్యాంకింగ్, ఫోన్ పే సేవలు నిలిచిపోవడంతో బ్యాంక్ అధికారులు సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆదివారం కూడా పనిచేయకపోవడంతో లబోదిబోమంటున్నారు. మిగతా బ్యాంకులు సేవలు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కొనసాగుతున్నాయని వివిధ బ్యాంకు ఖాతాదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు స్పందించి బ్యాంక్ ఆన్లైన్, నెట్ బ్యాంకింగ్, ఫోన్‌పే సేవలు సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.



కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ ముట్టడి

నవతెలంగాణ-నూతనకల్

మండలంలోని కాంగ్రెస్ నాయకులపై,కార్యకర్తలపై పోలీసులు అక్రమంగా, దౌర్జన్యంగా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ఆరోపించారు.ఆదివారం మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి పోలీస స్టేషన్‌ను ముట్టడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీకి పోలీసులు కొమ్ము గాస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు.అందరికీ న్యాయం చేయాల్సిన పోలీసులు పక్షపాతం చూపించడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య,నాయకులు జటంగి గణేష్ యాదవ్,సాగర్, మహేష్‌రెడ్డి, కేశవాచారి,ఉపేందర్‌రెడ్డి, అశోక్‌యాదవ్, గౌతమ్, శ్రీనాథ్, అంజి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమపథకాలు

నవతెలంగాణ-అర్వపల్లి

పేదప్రజలకు సంక్షేమ పథకాలను అందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ధరూర్ యోగానందాచార్యులు అన్నారు.ఆదివారం మండలపరిధిలోని కొమ్మాల గ్రామంలో సూరారపు వెంకటాద్రి నాయకత్వంలో 150 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా యోగానంద చార్యులు మాట్లాడుతూ తమ పార్టీకేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పోలీసులు ఎన్నికల నియమాలను పాటించడం లేదని, ఇంకా నాయకులకు ఎస్కార్ట్‌గా పనిచేస్తున్నారని,వెంటనే ఎస్కార్ట్‌ను తొలగించాలన్నారు.పోలీసులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు మోరపాక సత్యం ,పూర్ణచంద్రారెడ్డి, కుంటిగొర్ల శ్రీను, భాషబోయిన శ్రీనివాస్, సూరారపు సైదులు పాల్గొన్నారు.

కేసీఆర్ మేనిఫెస్టో సబండవర్గాలకు ఆమోదయోగ్యం

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

భారత రాష్ట్ర సమితితోనే రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తూడి నర్సింహారావు అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా ఆదివారం మండలపరిధిలోని నిమికల్ గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం మాట్లాడారు.కేసీఆర్ మేనిఫెస్టో సబ్బండవర్గాలకు ఆమోదయోగ్యంగా ఉందన్నారు. రైతులతో పాటు పేదవర్గాలకు రూ.5 లక్షల బీమా, అర్హులైన మహిళలకు రూ.3 వేలు, ఆసరా పెన్షన్లు పెంపు, కేసీఆర్ బీమా పథకం, అందరికీ సన్న బియ్యం, రైతుబంధు సాయం పెంపు, 400 కు గ్యాస్ సిలిండర్ పథకం,పేదలకు ఇళ్ల స్థలాలు వంటి సంక్షేమ పథకాలతో ప్రజల వద్దకు వస్తుందన్నారు. ప్రజలు మరోసారి ఆశీర్వదించి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మెన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మర్ల చంద్రారెడ్డి,, ముద్దం కృష్ణారెడ్డి, బెల్లంకొండ యాదగిరి, సర్పంచ్ గంపల దావీదు, ఎంపీటీసీలు ఎడవెల్లి ముత్తయ్య, మిర్యాల వెంకట్‌రెడ్డి, ముద్దం మధుసూదన్‌రెడ్డి, తంగెళ్ల మధుసూదన్‌రెడ్డి, క్రాంతినాయక్, గంపలసుందర్, వెంకన్ననాయక్ పాల్గొన్నారు.

తిరుమలగిరి: తిరుమలగిరి క్రాస్‌రోడ్డు చౌరస్తాలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్,కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్,సందీప్ నేత,షకీల్,రవీందర్,బాబు,నాని,త్రిశు ల్,మధు,రవీందర్, సుమన్,ఖాసీం,జగన్,సోమన్న,విగ్నేష్, నరేష్,మల్లేష్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టి మూడోసారి అధికారం చేపట్టడం ఖాయమని ఆపార్టీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఆ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు బాణాసంచా కాల్చి, సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రౌతు నరసింహారావు, గుర్రం సత్యనారాయణరెడ్డి,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ధరావత్ బాబునాయక్,బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షులు పుట్ట గురువేందర్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల ఉపాధ్యక్షులు భూక్యా నాగునాయక్,రావిచెట్టు సత్యం, నాగరాజు పాల్గొన్నారు.



చివ్వెంలలో...

అర్వపల్లి : అభివృద్ధి,సంక్షేమం బీఆర్ఎస్ లక్ష్యమని జెడ్పీటీసీ దావులవీరప్రసాద్‌యాదవ్ అన్నారు.మండలకేంద్రంలో ఆపార్టీ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించడం పట్ల వర్షం వ్యక్తం చేసి బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కడారి నరేష్ భైరబోయిన రామలింగయ్య చిల్లంచర్ల విద్యాసాగర్ రామలింగయ్య,పృధ్వీ, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సబ్బండవర్గాలకు అభివృద్ధికి బీఅర్ఎస్ మేనిఫెస్టో

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సబ్బండ వర్గాలకు అభివృద్ధికి బీఅర్ఎస్ మేనిఫెస్టో అని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి డైరెక్టర్ ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ ఆదివారం విడుదల చేసిన బీఆర్ఎస్ మేనిఫెస్టోను మండల కేంద్రంలో ఆదివారం ఎంపీపీ నెమ్మాది భిక్షం, మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ జన సమీకరణలో చదివి వినిపించారు.ఈ సందర్భంగా ఎంపీపీ నెమ్మాది భిక్షం మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే తెల్లరేషన్ కార్డు కలిగిన వ్యక్తి మరణిస్తే రూ.5 లక్షల బీమా కల్పిస్తామని, వికలాంగులకు రూ.6000 పింఛన్, రైతు బంధు పథకం ఎకరానికి 16000, ఇస్తామన్నారు.అర్హులైన పేద మహిళలకు నెలకు రూ.3000 అకౌంట్‌లో వేస్తామని, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రూ.400 కే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడి అంజయ్య పిఏసిఎస్ ఛైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, జిల్లా నాయకురాలు గార్లపాటి స్వర్ణ, తూముల ఇంద్రసేనారావు, జిల్లా, మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ్‌పద్మావతిరెడ్డి ప్రకటనపై కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పద్మావతిరెడ్డి ప్రకటన పట్ల యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు డేగ శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టంలోని ఆ పార్టీ కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేసుకుని బాణాసంచా కాల్చి సంబురాలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోవు శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఉత్తమ్ పద్మావతిరెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.జై కాంగ్రెస్, జై ఉత్తమ్,జై పద్మావతిరెడ్డి అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఒంటిపులి వెంకటేష్, గంధంయాదగిరి, బాల్ రెడ్డి , కాంపటి శ్రీను, సంతోష్ రోషన్, భాగ్యరాజు, వెంకట్, చింటూ, నవీన్, కళ్యాణ్, పాలడుగు సంజీవ్, గంధం జానీ, మాతంగి బసవయ్య కుడుములు లక్ష్మి నారాయణ, రేపూరి వెంకటాచారి, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

- కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్‌చంద్రశేఖర్

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్‌చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని సిరిఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గస్థాయి బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని, రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన నడుస్తుందని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎక్కడ కూడా ఫ్యాక్టరీలు లేవన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు.ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి నియోజకవర్గంలో కాషాయిజెండాను ఎగరవేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, నియోజకవర్గ ఇంఛార్జ్ కడియం రామచంద్రయ్య, అసెంబ్లీ కన్వీనర్ కాప రవికుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, జిల్లా నాయకురాలు పేరాల పూలమ్మ, వివిధ మండలాల అధ్యక్షులు గాజుల మహేందర్, శంకర్, సాగర్, రమేష్, చిరంజీవి, సంజీవరెడ్డి, వెంకట్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు,బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల బతుకులు మార్చే మేనిఫెస్టో

నవతెలంగాణ-గరిడేపల్లి

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోలో నిరుపేద బడుగు, బలహీన వర్గాల బ్రతుకులకు భరోసా అని బీఆర్ఎస్ పొనుగోడు గ్రామశాఖ అధ్యక్షుడు చామకూరి అంజిగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని పొనుగోడు గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరాన్ని గుర్తించి చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పెట్టుబడి సాయం కింద రూ.10,000ల నుంచి రూ.16,000 వేల వరకు దశలవారీగా పెంచుతామనేది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఈసందర్భంగా హుజూర్‌నగర్ అభివృద్ధి ప్రధాత శానంపూడి సైదిరెడ్డి 50 వేల మెజార్టీతో గెలుస్తారన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి యూత్ నాయకులు అనంతు కరుణాకర్‌గౌడ్, యూత్ నాయకులు రేఖ శివ, నందిపాటి వేణు, అనంతు నాగరాజు, మద్దెమడుగు అరవింద్, చిర్రా శ్రావణ్, వృధ్వి, మస్తాన్, మధు, సందీప్,సైదులు, సాయి, వేణు, కౌశిక్ పాల్గొన్నారు.

అమ్మవారికి వెండి చీర, ఆభరణాలు అందజేత

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని లింగాల గ్రామంలోని కనకదుర్గ ఆలయంలో కొలువైన శ్రీ దుర్గాభవాని అమ్మవారికి రూ.40 వేలు విలువచేసే వెండి చీర, ఆభరణాలను ఆదే గ్రామానికి చెందిన దేవాలయ కమిటీ ఛైర్మెన్ కేసిరెడ్డి కోటిరెడ్డి, శ్రీవాసవి దంపతులు దేవాలయ వేద పండితులు, గ్రామ పురోహితులు ఇరువంటి సత్యనారాయణశర్మకు ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో గ్రామ ప్రజలు పాలు పంచుకొని, దేవాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన తండు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఆదివారం తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం కుటుంబసభ్యులను గ్రామ సర్పంచ్ చూడి లింగారెడ్డి పరామర్శించి 50 కేజీల బియ్యం,సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి రూ.5వేలు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాడూరి సైదులుగౌడ్ 25 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ జటంగి వెంకన్న,బీఆర్ఎస్ నాయకులు పల్స శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



దేశం గర్వించదగ్గ నేత అబ్దుల్‌కలాం ఆజాద్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే డీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం భారతరత్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మెన్ దగ్గుపాటి బాబురావు మాట్లాడారు. దేశ ప్రజలు గర్వించదగ్గ మహానేత గొప్ప రాజనీతిజ్ఞుడు, శాస్త్రవేత్త, మానవతావాది నిరాడంబర జీవితాన్ని గడిపిన మహోన్నత వ్యక్తి మాతృదేశం కోసం జీవితాంతం పరితపించిన గొప్ప నాయకులన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పొదిల తిరుపతి, పాశం నరసింహారావు, వెంకటనారాయణ, చంటి, ముస్తఫా, వెంకన్న, ప్రవీణ్, బండ్ల గణేష్, ఈ మనోహర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





చివ్వెంలలో..

అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని ఆయా గ్రామాలలో శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా అమ్మవారిని కోలాటాలు,నృత్యాలు,భజనలతో భక్తులు ఊరేగింపుగా తీసుకొనివచ్చి మండపాల వద్ద వేద మంత్రోచ్చారణల నడుమ అమ్మవారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు మొదటి రోజు బాలత్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చివ్వెంల : శక్తిని అమ్మవారి రూపంలో కొలిచే నవరాత్రి ఉత్సవాలు మండల వ్యాప్తంగా ఘనంగా మొదలయ్యాయి.మండలపరిధిలోని అక్కలదేవి గూడెం గ్రామంలో కొలువై ఉన్న దుగ్గి దేవి ఆలయంలో దసర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నేటి నుంచి తొమ్మిది రోజుల పాటు కనక దుర్గమ్మ ఆలయంలో దేవి నవరాత్రులు వైభవంగా జరగనున్నాయి. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గమ్మవారు పది అలంకారాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చవా ఫౌండేషన్ వారి సంయుక్త అధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా నేడు 101వ ఉచిత వైద్య శిబిరాన్ని బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామం నందు నిర్వహించారు. ఉచిత మెగా వైద్య శిబిరం నందు శ్రీ ఆర్కే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చావా రాజ్ కుమార్, మలక్పేట యశోద హాస్పిటల్ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ కళాధర్ , దంత వైద్య నిపుణురాలు డాక్టర్ అశ్లేష గ్రామ పెద్దలు హాజరయ్యి రోగులకు పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరం నందు రోగులకు బిపి, షుగర్, న్యూరోపతి, బిఎండి, పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు 100 మందికి పరీక్షలు నిర్వహించారు.

కేసీఆర్ నుండి బీఫామ్ అందుకున్న పైళ్ల

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మూడవసారి భువనగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్‌ను హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో ఆదివారం అందుకున్నారు. సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తనపై నమ్మకం ఉంచి మూడోసారి బీఫామ్ అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు చేసిన సేవలు గుర్తించి బి ఫాం అందజేశారని తెలిపారు తమ ప్రభుత్వము 10 ఏళ్లలో చేసిన అభివృద్ధిని సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతానని తెలిపారు. ప్రజలు ఆశీర్వదించి మరోసారి భువనగిరి శాసనసభ్యునిగా అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

విష జ్వరాలతో కిటకిటలాడుతున్న ఆస్పత్రులు



నవతెలంగాణ-ఆలేరు టౌన్

పరిసరాల పరిశుభ్రత లోపించడం, దోమల సంతతి విపరీతంగా పెరగడంతో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. దోమల నివారణకు చర్యలు శూన్యంగా మారాయి. ఆలేరు పట్టణం వలు వార్డులలో ,సాయగూడెం, బహదూర్ పేట , మండలంలోని,పరిసర గ్రామాలతో పాటూ ఆలేరు పరిసర గ్రామాలలో పీడితుల సంఖ్య తగ్గుముఖం పట్టడం లేదు. చలి జ్వరం, జలుబుతో జ్వరం, ఒళ్ళు నొప్పులతో జ్వరం, దగ్గుతో బాధపడుతున్న వారు ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి క్యూ కాడుతున్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు వైద్యం చేస్తుండగా, తర్వాత నుండి మధ్య రాత్రి వరకు సైతం ఎమర్జెన్సీ వార్డులలో వైద్యం కోసం వస్తున్నారు. చలితో జ్వరంతో అధికంగా పేషెంట్లు వస్తున్నారు. రోజుకు దాదాపు 50 నుండి 100 మంది వరకు ఇదే పరిస్థితి.

బెడ్లు దొరకని పరిస్థితి..

బెడ్లు దొరకకపోవడంతో ప్రాథమికంగా వైద్యం చేయించుకొని తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఓపీలోనే ఇదే పరిస్థితి ఉంటే,ఎమర్జెన్సీలో మరో 50 నుండి 100 మంది వరకు చేరుతున్నారు. మండలంలోని పలు గ్రామాలలో జ్వరంతో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఆలేరు, ఆలేరు పరిధిలోని సోమరాజు బావి వద్ద, సాయి గూడెం, కొలనుపాక, మదనపల్లి , గుండ్లగూడెం, బహదూర్ పేట, మంతాపురి, షారాజుపేట , శివ లాల్ తండా, కంది గడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో అధికంగా వస్తున్నట్లు ఆసుపత్రి రికార్డుల ప్రకారం తెలుస్తుంది. ఆలేరు మండలంతో పాటు రాజపేట ,యాదగిరిగుట్ట మండలంలోని పరిసర గ్రామాల ప్రజలకి డెంగ్యూ, మలేరియా, ఇతర జ్వరాలు రావడంతో వేలాపాల లేకుండా పేషెంట్లు వస్తుండడంతో బెడ్లు దొరకని పరిస్థితి నెలకొంది. ఇటీవల కురిసిన వర్షాల అనంతరం, వర్షాలకు వాతావరణంలో వచ్చిన మార్పులతో పాటు, దోమలు అధికంగా పెరగడంతో పాటు, పరిసరాల పరిశుభ్రత లోపించడం కారణంగా జ్వరాలు వస్తున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు.

మేరుగైన ఆరోగ్యం కొరకు జాగ్రత్తలు తప్పనిసరి: ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ డాక్టర్ నిఖిల



ప్రజలు మెరుగైన ఆరోగ్యం కొరకు ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటించాలి. ఇటీవల వాతావరణంలో పెను మార్పులు వచ్చాయి. వాతావరణం లో ఒక రోజు వర్షం , మరొక రోజు తీవ్రమైన ఎండలు కారణంగా సమతుల్యత కోల్పోయింది. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగ పాటించాలి. ప్రతి ఒక్కరు కాచి, వడబోసిన నీటిని త్రాగాలి .మండలంలోని గ్రామాల ప్రజలు జ్వరం వచ్చినట్లయితే వెంటనే పీహెచ్సీ ఆసుపత్రి కి వెళ్ళాలి.తగ్గనట్లయితే ఆలేరు లోని ప్రభుత్వ ఆసుపత్రిలో వచ్చి చికిత్స చేయించుకోవాలి.

ఊహించని సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఊహించని విధంగా కేసీఆర్ సంక్షేమ పథకాలు ఎన్నికల హామీలలో ప్రకటించాలని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి గ్రంథాలయ సంస్థల చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ సమక్షంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భువనగిరి జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే సీఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో , మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు పాల్గొన్నారు.

నేడు భువనగిరి బంద్‌కు శివసేన పిలుపు

నవతెలంగాణ-భువనగిరి

ఉద్యోగ నోటిఫికేషన్ రాకపోవడంతోనే ప్రవళిక నిస్సహాహితకుర ఆత్మహత్య చేసుకున్నారని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివారం స్థానిక బాబు జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద తమ కార్యకర్తలతో మాట్లాడారు. ప్రవళిక ఆత్మహత్య, భువనగిరి నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందకపోవడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి పనితీరు నిరసిస్తూ ఈ నెల 16న తనగిరిలో శివసేన బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ బంధును ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊదరి బాల మల్లేష్ యాదవ్, బండారి సుమన్, బోయిన శివ, వాసగోని స్వామి, మల్లేశ్వరీ, రాజమాత, దుర్గా భవాని, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికైన వేములకొండ విద్యార్థిని

నవతెలంగాణ-వలిగొండ రూరల్

శనివారం సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన 67వ ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, స్కూల్ గేమ్స్ లో భాగంగా వాలీబాల్ అండర్ 17 బాలికల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేములకొండలో 10 వ తరగతి చదువుతున్న వల్కి మానస ఉత్తమ ప్రతిభను కనబరచి 19 నుండి 21 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎక్కలదేవి మల్లేశం తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్ ప్రభాకర్, గ్రామ సర్పంచ్ బోడ లక్ష్మమ్మ బాలయ్య, ఎంపీటీసీ సామ రాంరెడ్డి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బత్తుల గంగారం,ఉప సర్పంచ్ కట్ట సత్తయ్య తదితరులు అభినందించారు.

ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరు టౌన్


తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, ఉమ్మడి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ న్యాయ వాదుల లీగల్ సెల్ అడ్ హక్ కమిటీ ఎక్జిక్యూటీవ్ మెంబర్ గా, ఆలేరు పట్టణానికి చెందిన బార్ ఆసో యేషన్ అధ్యక్షులు, రావుల.రవీందర్ రెడ్డిని నియమిస్తూ శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మెన్, సోమ. భరత్ కుమార్ , భువనగిరి శాసన సభ్యులు పైళ్ళ.శేఖర్ రెడ్డి, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, నాగారం.అంజయ్య, సీనియర్ న్యాయ వాదులు జూకంటి .రవీందర్, గొట్టిపాముల.బాబురావు, గుడ్ల. స్వామి, బొబ్బిలి కేశవ రెడ్డి, రాజశేరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మసీద్ నిర్మాణానికి చేయూత

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలం లోని పహిల్వాన్ పురం లో నూతనంగా నిర్మించనున్న మసీద్ కోసం ఏ జె ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగా రెడ్డి సౌజన్యంతో నిర్మాణానికి ఉపయోగపడే 1 లక్ష రూపాయల విలువగల సామాగ్రి అందించడానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లీమ్ సోదరులు గోరేమియ, షానూర్, ఇబ్రహీం, జమాల్, ఖాన్ సాబ్, ఎజెఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న కుంభం అనిల్



నవతెలంగాణ-భువనగిరి రూరల్

పోచంపల్లి మండలం లోని పెద్ద రావులపల్లి గ్రామంలో జరిగిన ఇంటి ఇంటికి కాంగ్రెస్ కార్యక్రమంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మెన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి లు హాజరై, మాట్లాడారు. ప్రతీ ఇంటికి వెళ్ళి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను జనాలకి వివరిస్తూ ముందుకు కదులుతూ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన సుమారు 60 మంది కార్యకర్తలకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు.రాబోయే రోజుల్లో 60-70 సీట్లతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆదినారాయణ

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన వాళ్ళందాసు ఆదినారాయణను కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఆదివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి నియామక ఉత్తర్వులను అందజేశారు. అనంతరం ఆదినారాయణ మాట్లాడుతూ తన నియామకానికి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, ఎం పి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల్ పార్టీ ఉపాధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల సంయుక్త కార్యదర్శి గంగాదేవి రవి, చందుపట్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేష్, చందుపట్ల కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు పులి రాజు పాల్గొన్నారు.

ఎన్నికలకు పటిష్ట భద్రత: సీపీ డీఎస్ చౌహాన్

నవతెలంగాణ-భువనగిరి రూరల్





త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ఆదివారం రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహన్ జిల్లా కేంద్రంలోని అరోరా ఇంజినీరింగ్ కాలేజ్ లోని డిఆర్సి సెంటర్‌ను సందర్శించి, అక్కడి స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను కూడా సందర్శించారు. భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మోత్కూరు, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లను సందర్శించి అక్కడి పని తీరును పరిశీలించి వారికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి తమ వంతు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. రాచకొండ పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలలో అసెంబ్లీ ఎన్నికలను ఎటువంటి అవకతవకలు జరగకుండా నిర్వహించడానికి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సందర్భంగా కమిషన్ పేర్కొన్నారు. పాత నేరస్థులను బైండోవర్ చేస్తున్నామని, అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి అవసరమైన చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.

'ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయండి'



భువనగిరి రూరల్‌లో..

నవతెలంగాణ-వలిగొండరూరల్

భువనగిరిలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొనే ప్రజా ఆశీర్వద సభకు వలిగొండ మండలం నుండి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని మండల రైతు బంధు సమితి కన్వీనర్ పనుమటి మమత నరేందర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ముఖ్యమంత్రి ప్రజా ఆశీర్వద సభను జయప్రదం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ కార్యకర్తల సమన్వయ సమావేశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డేగల పాండరి, సోలిపురం సాగర్ రెడ్డి, గుడిసె రాజేశ్వరి నర్సింహ, బోడపట్ల బారతమ్మ జాన్ రెడ్డి, బొడ్డుపల్లి ఉమా కృష్ణ, నర్సింహ, నిమ్మల శ్రీనివాస్, బాలేశ్వర్, సోమిరెడ్డి, శ్రీనివాస్, నరేష్, ఐలయ్య, గీషా శ్రీనివాస్, ఎర్ర మహేందర్, ప్రభాకర్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : ఈనెల 16వ తేదీన సోమవారం రోజున భువనగిరి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో జరిగే బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ కి కెసిఆర్ విచ్చేస్తున్న సందర్భంగా ప్రజలు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు అభిమానులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జెడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య. వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి, చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు, మండల నాయకులు నల్లమస్ రమేష్ గౌడ్, చందుపట్ల రాజేశ్వరరావు, మధుసూదన్ రెడ్డి, జక్క రాఘవేందర్ రెడ్డి, అబ్బగాని వెంకట్ గౌడ్, కేశపట్నం రమేష్, కంచు మల్లయ్య, వెంకటస్వామి యాదవ్, సిలివేరు యేసు, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ర్యాకల శ్రీనివాస్, జడలు యషీల్ గౌడ్.సతీష్ పవన్, కస్తూరి పండు, మహేందర్ నాయక్, పుట్ట వీరేష్ యాదవ్, సిలివేరు మధు, మూలే నాగేంద్రబాబు, పల్లెపాటి రవికుమార్(కొండల్), పోల ప్రవీణ్ కుమార్ గౌడ్, బింగి జంగయ్య, మధు, ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

అలాగే భువనగిరి మండలంలోని బిఎన్ తిమ్మాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సమావేశం నిర్వహించగా భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి నీల ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎన్ తిమ్మాపురం ఎంపిటిసి ఉడుత శారద ఆంజనేయులు యాదవ్, ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు డొంకెల ప్రభాకర్ గౌడ్,పాల సంఘం చైర్మన్ జిన్నా నరసింహ,ప్రధాన కార్యదర్శి జిన్న నరసింహ,కుచ్చుల బిక్షపతి ఉడత మహేందర్, మోర రామ్ రెడ్డి,నకిరేకంటి హరిబాబు,విమలాకర్ అశోక్,అన్నెపు శ్రీశైలం,కైతపురం ఆంజనేయులు,ఎండి షాబీర్,ఎండి బాబా,మోర నర్సిరెడ్డి,మహిళా విభాగం అధ్యక్షురాలు ఉడుత కవిత,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గొర్లకాపర్ల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలి

- గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు

నవతెలంగాణ-తుర్కపల్లి



రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు గొర్రెల మేకల పెంపకందారులు, గొల్ల కురుమల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. ఆదివారం తుర్కపల్లిలో జరిగిన జీఎంపీఎస్ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గొల్ల కురుమలకు గొర్లు పంపిణీ చేస్తామని ఏడేళ్లుగా మోసగించి మళ్లీ ఓట్ల కోసం గ్రామాలకు వచ్చే నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. 50సం.గల వారికి పింఛన్లు,ఉచిత గొర్రెల బీమా పథకం, ప్రమాదంలో చనిపోయిన గొర్రెల కాపరులకు పది లక్షల ఎక్స్గ్రేషియా,గొర్రెల షెడ్లు, జీవాలకు ఉచిత వైద్యం మొదలైన డిమాండ్లను అన్ని రాజకీయ పార్టీలు మెనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లాలో రెండవ విడత 12 వేల మందికి గొర్రెలు పంపిణీ చేయాల్సి ఉండగా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. గొర్రెల పంపిణీ పథకంలో ఒక్కో యూనిటుకు 60,000 అవినీతి జరుగుతుందని ఆరోపించారు. జీఎంపీఎస్ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న 1016,559 జీవోలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు.పై సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న తుర్కపల్లిలో జరిగే జీఎంపీఎస్ మండల సమావేశానికి గొల్ల కురుమలు గొర్రెల మేకల పెంపకందారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కసరబోయిన చంద్రయ్య, స్వామి, పసుల సత్యనారాయణ, కసరబోయిన గోపాల్, బిక్షపతి, రాములు, మల్లయ్య పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ

నవతెలంగాణ-ఆలేరు టౌను



ఆలేరు పట్టణంలో మరియు మండలంలోని కోలనుపాకతో పాటు పలు గ్రామాలలో శనివారం బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయం ముందు, పోచమ్మ వాడ, రంగనాయకుల వీధి, కుర్మా సంఘం, సంతోష్ మాత ఆలయం ముందు, బీసీ కాలనీ, సిల్క్ నగర్, శివాలయం, మార్కండేయ ఆలయం, సాయి గూడెం రామాలయం వద్ద, బహదూర్ పేట, మండలంలోని పలు గ్రామాలలో మహిళలు అందంగా ముస్తాబై ఎంగిలిపూల బతుకమ్మ పండుగ నిర్వహించారు. సమీప చెరువులలో, కుంటాలలో బతుకమ్మలను వదిలారు. అనంతరం పప్పు, బెల్లం నైవేద్యాన్ని ప్రసాదంగా పలువురికి పంపిణీ చేశారు. శుక్రవారం ,శనివారం రెండు రోజులపాటు వివిధ గ్రామాల నుండి మహిళలు పూలను తీసుకువచ్చి ఆలేరు మార్కెట్లో, విక్రయించారు. వంద రూపాయల నుండి, సుమారు 500 రూపాయల వరకు పూలను స్థానిక ప్రజలు కొనుగోలు చేశారు. ఇలుపుల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులపాటు పూలు అమ్మడం ద్వారా గ్రామీణ మహిళలకు కలుగుతుంది. ఈకార్యక్రమంలో మండలం పట్టణంలోని పలువురు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

నేటి రోజుల్లో యువకులు ప్రభుత్వ ఉద్యోగాల గురించి ఆలోచించకుండా తమ సొంతంగా ఉపాధిని ఎంచుకోవాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆరెంజ్ సూపర్ మార్కెట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పబ్బు వంశీగౌడ్‌ను రాజగోపాల్‌రెడ్డి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులు స్వయంగా ఉపాధి ఏర్పాటుచేసుకొని తన కింద మరో పది మంది యువతకు ఉపాధి కల్పించాలన్నారు. మున్సిపల్‌లో ఏర్పాటుచేసిన సూపర్ మార్కెట్‌ను ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు సందగల్ల విజయసతీశ్‌గౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, కామిశెట్టి శైలజభాస్కర్, పంతంగి సర్పంచ్ బాతరాజు సత్యం, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణగోని శంకర్, నాయకులు ఉడుగు వెంకటేశ్‌గౌడ్, దూడల బిక్షంగౌడ్, ఉబ్బు వెంకటయ్య, రిక్కల సుధాకర్‌రెడ్డి, దిండు భాస్కర్, అర్ద వెంకట్‌రెడ్డి, మునగాల రాజశేఖర్‌రెడ్డి, దాసోజు బిక్షమాచారి పాల్గొన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా న్యాయవాదుల సమావేశం

నవతెలంగాణ-భువనగిరి

ఉమ్మడి నల్గొండ జిల్లా న్యాయవాదుల సమావేశం ఆదివారం స్థానిక వివేరా హెూటల్లో భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, సోమ భరత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటులో న్యాయవాదుల కృషి ఎంతో ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ న్యాయవాదులంతా కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి పైల లింగారెడ్డి సిద్దిరాములు జయపాల్ డప్పు మల్లయ్య వీరస్వామి రావుల రవీందర్ రెడ్డి జూకంటి రవీందర్ నల్లగొండ సూర్యాపేట రామన్నపేట చౌటుప్పల్ ఆలేరు భువనగిరి ఉమ్మడి నల్గొండ జిల్లా అడ్వకేట్స్ పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించాలి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని, క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపాలని పోచంపల్లి మండల వైస్ ఎంపీపీ పాక వెంకటేశం అన్నారు. ఆదివారం జలాల్ పూర్ గ్రామంలో గజేంద్ర నగర్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత అన్ని రంగాల్లో ముందుండి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్నే రజిత మల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి డైరెక్టర్ గోరెంటి శ్రీనివాస్ రెడ్డి, మాజి సర్పంచ్ శాపాక బిక్షపతి, ఉప సర్పంచ్ బైరు బాలరాజ్ గౌడ్, గుండ్ల రమేష్, నక శ్రీనివాస్ రెడ్డి, జిల్కపలి సుదర్శన్ రెడ్డి, ఆర్గానేజర్ శాపాక లింగస్వామి, గుండ్ల పరమేష్ క్రీడాకారలకు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవ తెలంగాణ రాజాపేట

రాజపేట మండలంలోని పాముకుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003- 2004 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మొదలు సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను పూలమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు .అలనాటి వైభవాలను, బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, బంగారు రెడ్డి ,వేణుగోపాల్, రామకృష్ణ పూర్వ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రుద్రమదేవి మహిళామార్క్స్‌లో బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలో రుద్రమదేవి మహిళా మార్క్స్ లో ఆదివారం ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ గొప్పదనాన్ని చాటే మహిళల పండుగ అని సీ ఈ ఓ పోగుల కవితారెడ్డి అన్నారు. ప్రకృతిని పూజించే పండుగ ఇదని,సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు.ఈ వేడుకల్లో డైరెక్టర్లు కళ్లెం లలిత, మేనేజర్ జి.సుజాత,మాధవి, ఉషశ్రీ, లావణ్య, సంతోష, యమున, వంగపల్లి ఏరియా పాలక వర్గ సభ్యులు తదితరులున్నారు.

వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మాకు ధీమా

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలే వైయస్సార్ టి ఎస్ పార్టీకి కొండంత అండ అని, నియోజకవర్గ కోఆర్డినేటర్ గ్యార నరేష్ అన్నారు. ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామం లో వైస్సార్, తెలంగాణ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అలేరు నియోజకవర్గ సమస్య ల కుంప టి గా మరిందని రెండూ పర్యాయలు, ఈ ప్రాంతా ప్రజాలు ఒట్లు వేసీ గెలిపిస్తే ప్రజల సమస్యలు , ఎక్కడా వేసినా గోంగడి అక్క డే అన్న చందంగా ఉందన్నారు. 108,104,చిన్న పిల్లల గుండె ఆపరేషన్,రుణమాఫీ,ఇందిరమ్మా ఇండ్లు,ఫీజ్ రియాంబర్స్మెంట్,చాలా ఎన్నో పథకాలను ప్రజలకు అందించిన గొప్ప నాయకుడు వైస్సార్ అని గుర్తు చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైస్సార్ తెలంగాణా పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రగాళ్ల విజేయ్, కొంపల్లీ సాందీప్ జనార్దాన్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ గెలుపు ఖాయం'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రానున్న శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ఈ పీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ నాయకుల రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇందిరమ్మరాజ్యం మళ్లీ తిరిగి వస్తుందని చెప్పారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పతనం తప్పదన్నారు.

తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌కే సాధ్యం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, కాంగ్రెస్, బీజేపీల అబద్ధపు ప్రచారాలు చేసేందుకు పల్లెలు, పట్టణాలకు వస్తున్నాయని బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. రాష్ట్రంలో ప్రజలంతా సంతోష పడే విధంగా సీఎం కేసీఆర్ మేనిఫేస్టోను విడుదల చేశారన్నారు. ఆసరా ఫించన్ల పెంపు, సబ్సీడీపై గ్యాస్ సిలిండర్, విద్యార్థినిలకు ఉచిత బస్సు సౌకర్యం, జర్నలిస్టులకు రూ.400లకే సిలిండర్, రేషన్ కార్డులు ఉన్న వారికి సన్న బియ్యం, సౌభాగ్య లక్ష్మీ వంటి పథకాలను ప్రకటించడంతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. కల్యాణ లక్ష్మీ రూ.2లక్షలు ఇస్తానని చెప్పి మరో సారి యువతుల వివాహాలకు పెద్ద మామగా సీఎం కేసీఆర్ నిలిచారని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, నాయకులు ఎరుకల హేమేందర్, సయ్యద్‌బాబా, గడ్డం చంద్రం, లకాన్, చిత్తర్ల బాలయ్య, కొన్యాల నర్సింహరెడ్డి, దావూద్, ఇస్మాయిల్, గోపగాని బాలకృష్ణ, బండ రామస్వామి, జంపాల రాజు, కాంటేకార్ పవన్‌కుమార్, నరహరి చారి, గ్యాదపాక క్రాంతి, వాసు, ఎస్.కే.జమాల్, టి.బాలరాజు, మనోజ్, ఎల్లస్వామి ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా బీసీని ప్రకటించడం పట్ల హర్షం

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023 కు సంబంధించి షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఆదివారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 55 మంది అభ్యర్థులతో విడుదల చేసిన జాబితాలో ఆలేరు అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన బీర్ల ఐలయ్య కు చోటు లభించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ గుర్తించి బీసీ అభ్యర్థిని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల ప్రతినిధులు రావుల ఉపేందర్, జూకంటి రాములు, సాంబేష్, ఉమేష్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

4

నల్లగొండ రీజియన్

సోమవారం | అక్టోబర్ 16,2023 | www.navatelangana.com

ప్రజా సేవకుడిగా పనిచేస్తా: బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యని ఎఐసీసీ, పీసీసీ ప్రకటించడంతో పార్టీ కార్యకర్తలు పెద్దఎతున్న సంబురాలు నిర్వహించారు. అనంతరం ఐలయ్య ప్రజల ఆశీర్వాదం తీసుకున్నారు. మండలంలోని తూర్పుగుడెం గ్రామంలో, ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీశ్రేణులను కలిశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్, ధర్మారం వెంకటాపురం బొమ్మలరామారం మండలం, సోలిపేట, ప్యారారం, గుండాల మండలం మరిపడిగే, మోటకొండూరు మండలం నాంచారి పేట, గ్రామాల నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో కానుగు బాలరాజు, జెన్న సిద్దులు, మాటూరు రవి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



లింగయ్య మృతి బాధాకరం

- రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన సీఐటీయూ జిల్లా నాయకులు, గ్రామపంచాయతీ యూనియన్ మాజీ మండల అధ్యక్షులు తిప్పర్తి లింగయ్య మృతి బాధాకరమని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం అన్నారు. ఆదివారం లింగయ్య దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్మికుల పక్షాన, కార్మికుల సమస్యలపై తన చివరి శ్వాస వరకు నిరంతర పోరాటం చేసిన వ్యక్తి లింగయ్య అని గుర్తు చేసుకుని విప్లవ జోహార్లు అర్పించారు. ఆయన వెంట సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ పథకాలతో కేసీఆర్‌కు దిమ్మ తిరిగింది

- మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలను చూసి కేసీఆర్‌కు దిమ్మ తిరిగిందని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు అంకతి సత్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు మండలంలోని పలు గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయబోయే పథకాలను కేసీఆర్ కాపీ కొట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆరు గ్యారంటీ పతకాలు సౌభాగ్య లక్ష్మీ, గృహ లక్ష్మీ నిరుపేదలకు గ్యాస్ వంటి పతకాలను నిరుపేదలకు అందుబాటులో ఉండేలా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. గత తొమ్మిదెళ్లుగా అధికారంలో ఉన్న కేసీఆర్ నిరుపేదలను వంచించారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటి అభివృద్దే తప్ప బీఆర్ఎస్ పాలనలో ప్రజలకూ ఓరిగింది శూన్యమని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకర్గ వర్గ ఇన్‌చార్జి కుందూరు జైవీర్‌రెడ్డి, సీనియర్ నాయకులు యడవెళ్ళి రంగశాయిరెడ్డి, డీసీసీ అధ్యక్షులు బిక్షా నాయక్, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, ఎంపీటీసీ విశ్వనాదుల రాణి రమేశ్, ఉన్నం చిన వీరయ్య మెరెడ్డి వెంకట్ రాహుల్, యడవెళ్ళి వల్లభ్ రెడ్డి, నర్సింగ్, విజయ్ కుమార్ తదతరులు పాల్గొన్నాను.



అన్ని రంగాలలో బీఆర్ఎస్ సర్కార్ విఫలం

- ఇంటింటి ప్రచారంలో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రాష్ట్రంలో ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయిందని నిరుద్యోగులను మోసం చేస్తూ విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పోచంపల్లి మండలం లోని పెద్ద రావులపల్లి గ్రామంలో జరిగిన ఇంటి ఇంటికి కాంగ్రెస్ కార్యక్రమంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మెన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు లో పాల్గొని జగత్ పల్లి పెద్దగూడెం, జూలూరు గ్రామాలలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రచారం చేశారు. ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి సుమారు 60 మంది చేరినట్టు తెలిపారు. మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో 70 సీట్లతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని ధీమా వ్యక్తం చేశారు. భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని ప్రజలు సుఖసంతోషంగా ఉన్నారన్నారు బిఆర్ఎస్. ప్రభుత్వముపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారన్నారు ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ సామ మధుసూదన్ రెడ్డి మరి నరసింహారెడ్డి సామ మోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మనందరి లక్ష్యం కాంగ్రెస్ జెండాను ఎగరవేయడమే



- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ప్రధాన ఎజెండా నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయడమేనని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్లో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త, పాత తేడా లేకుండా మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే అన్ని సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు. ఎన్నికలకు కేవలం 45 రోజుల సమయం మాత్రమే ఉన్నదన్నారు. ప్రతి కార్యకర్త ప్రతి గడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే ఆరు గ్యారెంటీ పథకాలను వివరించి ఓటు వేసేలా వారిని చైతన్యం చేయాలన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో అంతా ఉత్త మాటలేనన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల కోసం నిర్వహించే ఏ పరీక్షలు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం సక్రమంగా నిర్వహించలేదని దుయ్యబట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న 12 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఒగోడు మాజీ ఎంపీటీసీ బోడ జ్యోతి వెంకన్న ఆధ్వర్యంలో సుమారు 200 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి నకిరేకంటి ఏసు పాదం, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, డీసీసీ జిల్లా కార్యదర్శి యాస కరుణాకర్ రెడ్డి నాయకులు లింగాల వెంకన్న, నూకల రఘునందన్‌రెడ్డి, గాజుల సుకన్య, బచుపల్లి పద్మ, గంగాధర పద్మ కొండ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండ సీఐటీయూ జెండా



- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కోదాదరూరల్

కార్మికులకు అండ సీఐటీయూ జెండా అని ఆ సంఘం జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలో సీఐటీయూ కార్యాలయంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో సంఘటిత, అ సంఘటిత రంగ కార్మికుల సమస్యల కోసం, ప్రభుత్వ రంగా ఉద్యోగ సంస్థల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి వారికి కనీస వేతనం పీఎఫ్,ఈఎస్ఐ బోనస్ ఉద్యోగ భద్రత గుర్తింపు కార్డులు తదితరు సమస్యలు పరిష్కారం కోసం ముందుండి పోరాటం చేస్తున్న సీఐటీయూను కార్మిక వర్గం స్వాగతిస్తుందన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పోరాటం చేసిన చరిత్ర తమ సంఘానికే దక్కిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలో ఉంచాలన్నా.. దించాలన్నా ఒక కార్మిక వర్గానికి ఆసక్తి ఉంటుందని వారన్నారు. పోరాటంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎన్ని కేసులైనా, అక్రమ అరెస్టులైనా మొక్కవోని ధైర్యంతో సీఐటీయూ ముందుండి కార్మికుల కోసం వారి సమస్యలు పరిష్కారం కోసం ముందుండి పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

రద్దు చేయాల్సిందే.. చర్యలు తీసుకోవాల్సిందే

- సీనియర్లను కాదని ..జూనియర్లకు ప్లాట్లా?
- నేడు కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేస్తాం
- హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, గుండగోని జయశంకర్‌గౌడ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జర్నలిస్టుల ముసుగులో భూ కుంభకోణానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు భూమి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, గుండగోని జయశంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ భవన్‌లో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ఉద్యమ కార్యాచరణను రూపొందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం నాయకులుగా వ్యవహరిస్తూ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను అందిస్తామని హామీ ఇచ్చి జర్నలిస్టుల అందరి పేరు చెప్పి కొంతమంది మాత్రమే జీవో నెంబర్ 59 ద్వారా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.30 ఏళ్లుగా నల్గొండలో జర్నలిస్టుగా పనిచేస్తున్న వారిని కాదని ఇటీవల వచ్చిన వారికి ప్లాట్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో జరిగిన భూ కుంభకోణంపై జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ఉద్యమ కార్యాచరణ రూపొందించి ఇళ్ల స్థలాలు సాధించేవరకు ఉద్యమాలు కొనసాగిస్తామని, అక్రమంగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి రిజిస్ట్రేషన్ రద్దు చేసేంతవరకు పోరాడుతామన్నారు. సోమవారం రెండవ దఫా జిల్లా కలెక్టర్‌ను కలిసి ఈ భూధందాపై వివరాలు అందించనున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రాతికిందిఅంజయ్యగౌడ్,పగడాల సురేష్, లక్ష్మణ్, పులిమామిడి మహేందర్‌రెడ్డి, నకిరేకంటి శ్రీనివాస్‌గౌడ్, మహేశ్వరం రాంప్రసాద్, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, బత్తులఉపేంద్ర, ఎన్నమల్లరమేష్‌బాబు, సురేష్,లక్ష్మణ్,నకరబోయినమల్లేష్‌యాదవ్, కట్టా సుధాకర్,జానయ్య సలీముద్దీన్, అల్లి మల్లికార్జున్‌యాదవ్, ముచ్చర్ల విజయ్, శ్రీనివాస్, దండంపెల్లి రవికుమార్‌గౌడ్, మధు, కృష్ణ, పిట్టల రామకృష్ణ, సత్యం, రాజశేఖర్, మధు, శేఖర్ పాల్గొన్నారు.

మునుగోడు బరిలో కాంగ్రెస్ పోటీ చేస్తుంది

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు.పెద్ద కొండూరు,శేరిల్ల, మసీదుగూడెం, మందోల్లగూడెం, సింగరాయచెరువు, కేసారం గ్రామాలలో ప్రజా చైతన్య యాత్ర ఆదివారం దిగ్విజయంగా సాగుతుందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ మునుగోడు బరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఖచ్చితంగా నేను పోటీ చేస్తున్నానని ఆయన తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు అధర్య పడవద్దని ఆయన తెలిపారు.గ్రామ గ్రామానికి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన చెప్పారు.ఏ గ్రామానికి పోయిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చలమల్ల కృష్ణారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను ప్రతి ఓటరుకు అర్థమయ్యేలా చెప్పాలని చెప్పారు.తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రుణం తీర్చుకోవాలని ఆయన ప్రజలను కోరారు.బీఆర్ఎస్ మేనిఫెస్టో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కెసిఆర్ కాపీ కొట్టారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ మండల టౌన్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,బోయ దేవేందర్,సుర్వి నరసింహ గౌడ్,తీగుల చంద్రయ్య,దోర్నాల శ్రీనివాస్,ఏనుగు రఘుమా రెడ్డి,శేఖర్ గౌడ్,జింద్రు అంజిరెడ్డి,చేవెల్లి వెంకటేష్ పాల్గొన్నారు.





ఉన్నత విద్యావకాశాల కల్పనలో బీఆర్ఏఓయూ ఎంతో కృషి

- నల్లగొండ ఆర్సీసీలో సైకాలజీతో పాటు నూతన కోర్సులు
- అడ్మిషన్ల స్థానంలో నల్లగొండ ముందుండడం హర్షణీయం
- బీఆర్ఏఓయూ వీసీ ప్రొఫెసర్ సీతారామారావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ ఉన్నత విద్యా అవకాశాల కల్పనలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎంతో కృషి చేస్తుందని, యూనివర్సిటీ అందించే కోర్సులను అర్హులైన అభ్యర్థులంతా సద్వినియోగం చేసుకోవాలని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సీతారామారావు సూచించారు. నల్లగొండలోని ఎన్జీ కళాశాల ప్రాంగణంలో ఆదివారం డాక్టర్ బీఆర్ ఏఓయూ రీజినల్ కోఆర్డినేటర్ సెంటర్‌లో యూనివర్సిటీ ఉమ్మడి జిల్లాలోని స్టడీ సెంటర్స్, కోఆర్డినేటర్స్, కౌన్సిలర్లు, జాక్టోళ్లతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన యూనివర్సిటీ జెడీ డాక్టర్ బీ.ధర్మానాయక్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 27 శాతం ఉంటే దానిలో 17 శాతం ఓపెన్ యూనివర్సిటీలో చదివే అభ్యర్థులే ఉన్నారని గుర్తు చేశారు. నేటి ఆధునిక కాలానికి అనుగుణంగా రెగ్యులర్ యూనివర్సిటీలకు దీటుగా బిఆర్ఏఓయు సైతం సెమిస్టర్ విధానం అందుబాటులోకి తెచ్చి నాణ్యమైన, గుణాత్మక విద్యను సాంకేతికతతో అందిస్తున్నట్లు తెలిపారు. అత్యంత నాణ్యతతో కూడిన స్టడీ మెటీరియల్స్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 2024 - 25 విద్యా సంవత్సరంలో నల్లగొండ ఆర్సీసీలో ఎంఎస్సీ సైకాలజీ తో పాటు హైదరాబాద్లోని యూనివర్సిటీలో అమలు చేస్తున్న అన్ని కోర్సులను అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతరం బీఆర్ఏఓయూ జెడి. డాక్టర్ బీ.ధర్మానాయక్ మాట్లాడుతూ యూనివర్సిటీ అందించే విద్యా అవకాశాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా ప్రచారం చేయాలన్నారు. అనంతరం ఆర్సీసీ కోఆర్డినేటర్ డాక్టర్ అంతటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వీసీ, జేడీలను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చందా జగదీశ్వర్, పద్మ, డాక్టర్ లింగన్న బోయిన లేఖనంద స్వామి, బొడ్డుపల్లి రామకృష్ణ, లింగారెడ్డి, నాగరాజు, బిఆర్ఏఓయు సీనియర్ జూనియర్ అసిస్టెంట్‌లు, బద్దం మహేష్, శ్రీకాంత్, రేఖ, రమేష్, సురేష్ తో పాటు ఉమ్మడి జిల్లాలోని స్టడీ సెంటర్స్ కోఆర్డినేటర్లు, కౌన్సిలర్లు, జాక్టోలు పాల్గొన్నారు.



గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా

నవతెలంగాణ-చింతపల్లి

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటి పథకాలతో చింతపల్లి మండలంలో అన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లా అని కాంగ్రెస్ నేత కట్ట శ్రీకాంత్ అన్నారు. ఆదివారం ఆయన చింతపల్లి మండలంలోని కురంపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త అయిన గణేష్ కుమారునికి అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేసి అనంతరం మాట్లాడారు. రానున్న ఎలక్షన్ లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని దేవరకొండ ఖిల్లా పైన కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని తెలిపారు. బాలునాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే సత్తా యువతకే ఉందన్నారు.

కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల పర్వం

నవతెలంగాణ-బొమ్మలరామారం

కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం మొదలైంది.ఇందులో భాగంగా ఆదివారం నాడు బొమ్మలరామారం మండలం మర్యాల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువత,గ్రామ పెద్దలు, అనంతరం వారికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....బీఆర్ఎస్ నేతలు దొంగ హామీలతో కాలాన్ని వెలదీస్తున్నారని కాంగ్రెస్, ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.ప్రజల సంక్షేమ పథకాలని అందాలంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని,కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీం పథకాన్ని గడప గడపకు తీసుకెళ్లాలని సూచించారు.ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని. ప్రజలంతా కాంగ్రెస్ వెంటే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ... బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని,అందుకే కాంగ్రెస్ లోని చేరినట్టు తెలిపారు.కాంగ్రెస్ పథకాలను గ్రామాల్లో తిరిగి ప్రచారం చేస్తామని,వచ్చే ఎన్నికల్లో ఆలేర్ లో ఐలయ్యను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఈదులకంటి రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ సత్యనారాయణ,మాజీ సింగల్ విండో చైర్మన్ మోకు మధుసూదన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్,ముద్దం శ్రీకాంత్ రెడ్డి,ఈదులకంటి జంగా రెడ్డి, తోట్ల వెంకటేష్, నాగిరెడ్డి కిష్టా రెడ్డి, నాగిరెడ్డి బాల్ రెడ్డి, ముద్దం రాంరెడ్డి, నర్రా క్రిష్ణ రెడ్డి, మాచనగారి చంద్రారెడ్డి, ఈదులకంటి ధర్మ రెడ్డి, మోకు నారాయణ రెడ్డి,ముత్యాల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యువకులు పాల్గొన్నారు.



రైతునేస్తం పద్మశ్రీ అవార్డు ఐవీసుబ్బారావు వార్షిక అవార్డు 2023 ప్రదానోత్సవం

నవతెలంగాణ-గరిడేపల్లి

రైతునేస్తం 19వ వార్షికోత్సవం సందర్భంగా వ్యవసాయ రంగానికి జీవితాంతం సేవలందించిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ ఐవి సుబ్బారావు పేరిట రైతునేస్తం పురస్కారాలు, వ్యవసాయ అనుబంధ రంగాలలో విశేష ప్రతిభ కనబర్చిన శాస్త్రవేత్తలు అభ్యుదయ రైతులు, విస్తర్ణ విభాగంలో అధికారులను అవార్డులతో ప్రతి సంవత్సరం ఘనంగా సత్కరిస్తుంది.2023 అక్టోబర్ 14వ తేదీ శనివారం సాయంత్రం ఆరు గంటల నుండి స్వర్ణభారత్ ట్రస్టు ద్వారా ఆత్కూర్, గన్నవరం దగ్గర, కృష్ణాజిల్లా ఆంధ్రప్రదేశ్ నందు జరిగింది.అనంతరం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో శాస్త్రవేత్తలు చేపట్టిన సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయ శిక్షణా కార్యక్రమాలు, ప్రదర్శన క్షేత్రాలు సేంద్రీయ ఉత్పత్తులో పంపిణీలతో విస్తృత కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించినందుకుగానుఅవార్డును పొందినట్టు తెలిపారు.



అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా మేనిఫెస్టో

నవతెలంగాణ-అడ్డగూడూరు



రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వములో యావత్ తెలంగాణ ప్రజానీకానికి సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయాలని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మ్యాని ఫెస్టో ప్రకటించడం జరిగిందని మాజీ మార్కెట్ ఛైర్మెన్ చిప్పలపల్లి.మహేంద్రనాథ్ ఆదివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ :ఈ దేశం లో ఏ రాష్ట్రంలో లేని పథకాలను ప్రకటించిన కెసిఆర్ కే మళ్ళీ తెలంగాణ ప్రజలు పట్టం కట్టాలని తెలంగాణ ప్రజలు ఊహించని పథకాలు ఈ రోజు కెసిఆర్ ప్రకటించిన టిఆర్ఎస్ మేనిఫెస్టో అని, భావి తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకే ఉన్నదని ఇగ కాంగ్రెస్ పార్టీ మరియు బీజేపీ లు అన్ని సర్దుకొని పోవాలని కారు గుర్తు పై ఓటు వేసి బి.అర్.ఎస్ పార్టీ నీ గెలిపించి ముచ్చటగా మూడోసారి కెసిఆర్ నీ ముఖ్య మంత్రి గా చూడాలన్నారు.తెలంగాణ అన్నపూర్ణ పేరుతో ప్రతి ఇంటికి సన్న బియ్యం, అక్రిడేషన్ కార్డు వున్నా జర్నలిస్టులకు 400 గ్యాస్ సిలిండర్,మహిళలకు 3000 భృతి,ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి 15 లక్షలు,దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తామన్నారు. ఆసరా పెన్షన్లు 5000 వరకు పెంపు వుట్టుంది అని మ్యాని పేస్ట్ లో ప్రకటించడం జరిగింది అని తెలిపారు.

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన బీఆర్ఎస్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి

ఎన్నికల కోడ్ ఉల్లంఘించి బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సభా ప్రాంగణంలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులతో పనులు చేయిస్తున్న కమిషనర్ను సస్పెండ్ చేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ డిమాండ్ చేశారు ఆదివారం సభ స్థలం వద్ద మున్సిపల్ కార్మికుల తో పనులు చేయించడానికి నిరసిస్తూ ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ సానిటరీ ఇన్స్పెక్టర్ దగ్గర ఉండి పనులు చేయిస్తున్నారని ఆరోపించారు వారు ప్రభుత్వ అధికారుల మాదిరిగా కాకుండా టిఆర్ఎస్ ఏజెంట్గా పని చేస్తున్నారని ఆరోపించారు. భువనగిరి మున్సిపల్ కు సంబంధించిన చెత్త టాక్టర్లు,చెత్త ఆటోలు, జెసిబి,డోజర్ ను, వాటర్ ట్యాంకులను మున్సిపల్ సంబంధించిన కార్మికులను ఆయన నిష్టానుసారంగా టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం సభ కోసం వాడుతున్నారని ఆరోపించారు నాలుగు రోజులుగా పట్టణంలో పరిశుద్ధ పనులు జరగడంలేదని ఆరోపించారు మురుగునీరు నిలిచిపోయి దోమలు ఈగలు క్రిమికీటకాలు సంచరిస్తూ ప్రజల ఆరోగ్యం అనారోగ్య పాలవుతుందన్నారు వెంటనే కమిషన్ సస్పెండ్ చేయాలని కోరారు చేస్తున్నాము ఈకార్యక్రమంలో నాయకులు పడగెల ప్రదీప్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా గిరీష్ కుమార్ గౌడ్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజు మైనారిటీ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రఫీ ఉదిన్ గౌరీ వాజిద్ దర్గాయి దేవేందర్ దాసరి మధు కాల్య నాగరాజు తాడూరి బాలరాజ్ గాయపాక వెంకటేష్ మహేందర్ రాము నర్సింగరావు పాల్గొన్నారు. బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ మున్సిపల్ కార్మికులతో పనిచేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ స్థానిక ఎన్నికల రిటర్న్ అధికారికి బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్ మాయ దశరథ మాజీ కౌన్సిలర్ చందా మహేందర్, నాయకులు బలరాం పాల్గొన్నారు.



వైఎస్సార్టీపీ అభ్యర్థిగా రమావత్ స్వామినాయక్ దరఖాస్తు



నవతెలంగాణ-పెదవూర

వైయస్సార్టీపీ నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా పార్టీ టికెట్ ఆశిస్తున్న రమావత్ స్వామి నాయక్ ఆదివారం హైదరాబాద్ లోటస్ ఫండ్‌లో వైఎస్సార్టీపీ రాష్ట్ర కార్యాలయంలో టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు దరఖాస్తు పత్రాన్ని రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం రమేష్ అందజేశారు. పార్టీ తన సేవలు గుర్తించి తన నాగార్జున సాగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇస్తే నాగార్జున సాగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తానని, బీసీ, గిరిజనుల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, చెరువుగట్టు ఆలయ మాజీ డైరెక్టర్ రాధారాపు బిక్షపతి - విజయలక్ష్మి, దోసాపాటి ప్రసాద్, ప్రజాపురం రాములు, రాచకొండ నర్సింహ చారి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ కాండువాలు కప్పుకున్నారు. రానున్న ఎన్నికల్లో వారి గెలుపుకై అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, జేరిపోత్తుల భరత్, మట్టిపల్లి శీను తదితరులు పాల్గొన్నారు.

నా బలం.. బలగం ప్రజలే

- 'నవతెలంగాణ'తో ముఖాముఖిగా కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి నా గెలుపునకు నాంది అవుతుంది.నా బలం బలగం ప్రజలే నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్దే నా గెలుపునకు బాటలు వేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.శనివారం ఆయన 'నవ తెలంగాణ'తో ముఖాముఖిగా మాట్లాడారు.ప్రస్తుతం జరగబోవు ఎన్నికల్లో గెలిస్తే, ఎంత మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు?

వాళ్ల వీళ్ళ మాదిరిగా గడ్డాలు పెంచుకుని సన్యాసం తీసుకుంటామని చెప్పే వాళ్ల మాటమీద నిలబడింది లేదు.కోదాడలో కచ్చితంగా కారు గుర్తు 150 స్పీడుతో వెళ్లి అసెంబ్లీలో ఆగిద్ది అని నూటికి నూరు శాతం ఈ గడ్డమీద ఎగిరేది గులాబీ జెండా నేనని ఘాటుగా ధీమ వ్యక్తం చేశారు.

గడిచిన ఐదేండ్లలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించండి?

ఏ పార్టీ చేయలేని పనులన్ని నేను చేసి చూపించా.బిందెడు నీళ్ల కోసం ప్రజలు క్యూలో ఉన్న రోజులను మార్చి చూపించా. నేను అధికారంలో వచ్చిన నాటి నుండి నీటి కొరత లేకుండా మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామానికి అందించా.నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటికీ సాగునీటికి శాశ్వత పరిష్కారం చేశా. 30 పడకల ఆస్పత్రిని 100 పడకలుగా మార్చా. కోర్టులను మంజూరు చేయించా.అనేక సంక్షేమ పథకాలు అందించి నియోజకవర్గం అభివృద్ధికి పునాదులు వేశా.

అసమ్మతి ప్రభావం నుండి బయటపడదానికి మీ కార్యాచరణ ఏంటి?

ప్రజలు ఈ ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులు ఏ ప్రభుత్వం బాగుండాలో నిర్ణయిస్తారే తప్పా... నాయకులు ఏదో ప్రభావితం చేస్తే వాళ్ల మారరు.ప్రజలు చైతన్యవంతులు ఏ ప్రభుత్వం అధికారంలో ఉండాలో కోరుకుంటారు.అధికారంలో ఉండడానికి ఎవర్ని గెలిపించాలో వారినే గెలిపిస్తారు.

అసమ్మతి వర్గం పార్టీ మారితే పరిస్థితి ఏంటి?

ఎవరి రాజకీయ భవిష్యత్ కోసం వారు ఆలోచించు కుంటారు. నా మీద కోపంతో వాళ్ల రాజకీయ భవిష్యత్ ఎందుకు పాడు చేసుకుంటారు.ఇవాళ కాకపోతే రేపు పార్టీ ఉంది. ఆలోచించడానికి నేను ఒక్కడినే శాశ్వతం కాదుగా అధిష్టానం చూసుకుంటుంది.

అసమ్మతి వర్గాన్ని బుజ్జగించే ప్రయత్నాలు చేశారని చర్చ జరుగుతుంది నిజమేనా?

మేము ఎవర్ని పోగొట్టుకోవడానికి సిద్దంగా లేం.కలిసి పని చేసే ప్రతి ఒక్కర్ని కలుపుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. కేవలం మనస్సులో ఒకటి పెట్టుకుని ఇంకో పని చేసేవారు ఎంత చెప్పినా వినరు .ఎవరికైనా నా అభిప్రాయాల వల్ల ఇబ్బందులు కలిగితే వాటిని సరిదిద్దుకుంటాం.

దళితబంధు పథకంపై జరిగిన ప్రచారాలు మీ విజయంపై ప్రభావం చూపుతాయని భావిస్తున్నారా?

ఆ ప్రచారాలు దుష్ప్రచారాలు, అసత్య ప్రచారాలు. నిందారోపణలే తప్ప నిజాలు కావు.

ప్రచారంలో ముందంజలో ఉండటానికి ఎటువంటి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు?

ఎన్నికలు వచ్చాయని నేను హైదరాబాదు నుండి బెంగళూరు నుంచి వచ్చి ప్రజలను కలవడానికి రాలేదు. గెలిచిన నాటి నుండి నేటి వరకు ప్రజల్లోనే ఉన్నా.ప్రజా సమస్యలే ప్రధాన ఏజెండాగా పనిచేస్తూ పోతా.

సంక్షేమపథకాలు దక్కని వారికి ఎలా మెప్పించగలుగుతారు?

సంక్షేమపథకాలు దక్కని ఏ గ్రామం లేదు.ప్రభుత్వం నుండి అందిన సంక్షేమపథకాలు ఏదో ఒకటి ప్రతి కుటుంబాన్ని చేరాయి.

గతంలో అభివృద్ధి చేశాం గెలుపు మాదేనని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.దీనిపై మీ కామెంట్?

వారు చేసిన అభివృద్ధి ఏంటి వారి కుటుంబాలను అభివృద్ధి చేసుకున్నారు.అవినీతిని అభివృద్ధి చేసుకున్నారు.కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు మాత్రమే చేశారు. వారి వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులు కేటాయించారు?

గడిచిన ఐదేండ్ల కాలంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం సుమారు రూ. 2565 కోట్లు కేటాయించి అభివృద్ధి చేశాం.

నియోజకవర్గ ప్రజలకు మీరిచ్చే సందేశం ఏంటి?

న్యాయ నిర్ణీతలు ప్రజలే. మన ఇంటిని బాగు చేసుకోవాలని సుదీర్ఘ ఆలోచనతో ఎలా చేస్తామో ఈ రాష్ట్రాన్ని బాగు చేయగల నాయకుడెవరని ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది.కాబట్టి ఓటు అనేది చిత్తు కాగితం కాదు తలరాతను మార్చే ఓటును అభివృద్ధి చేసే పార్టీకి నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకున్ని గుర్తించి ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు.

తుంగతుర్తి గడ్డపై మరోమారు ఎగరనున్న గులాబీ జెండా

- ఆరు దశాబ్దాలలో జరగని అభివృద్ధి 9 ఏండ్లలోనే..
- అభివృద్ధి,స్థిరీకరణ కోసం మళ్లీ గాదరి కిశోర్‌కుమారే కావాలంటున్న ప్రజలు



నవతెలంగాణ-తిరుమలగిరి

రాజకీయాలలో 30 ఏండ్లకోసారి పెనుమార్పులు వస్తాయని రాజకీయ విశ్లేషకులు మేధావులు చెబుతూ ఉంటారు. ఊహించిన విధంగానే 2014లో తుంగతుర్తి నియోజకవర్గానికి అభివృద్ధి కారణజన్ముడుగా గాదరి కిషోర్‌కుమార్ వచ్చి కొత్త ట్రెండు మార్పుగా నిలిచారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని తొమ్మిదేండ్లలో చేసి చూపించారని, తుంగతుర్తి గడ్డపై మరోమారు గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ఊహించని అభివృద్ధి జరిగిందన్నారు.తొమ్మిదేండ్లకాలంలో రూ.6500 కోట్ల నిధులతో చేసిన పనులు దాని నిరూపిస్తున్నాయన్నారు. వరుస విజయాలు సాధించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేసి ఇవ్వని హామీలను కూడా నెరవేర్చారన్నారు. ఆధునిక పరిజ్ఞానం, నేటితరం, యువతరంకు అనుగుణంగా పరిపాలన సాగిస్తూ ముందుకు సాగుతూ తుంగతుర్తి నియోజకవర్గ రూపు రేఖలు మార్చారన్నారు. విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి పాత, కొత్త తరం వాళ్లను కలుపుకుపోతూ, పార్టీలకతీతంగా విమర్శలకు తావు లేకుండా శతాబ్ది ఎక్స్‌ప్రెస్ లాగా అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలను ప్రత్యక్షంగా చూసి సంబంధిత అధికారులతో మాట్లాడి అభివృద్ధికి తుంగతుర్తిని చిరునామాగా నిలిపారన్నారు.గోదావరి నీళ్లను ఎస్సారెస్పీ కాలువల ద్వారా అందించి బీడు భూములను సాగులోకి తీసుకువచ్చి రైతుల మొఖాల్లో ఆనందం నిలిపారన్నారు. నియోజక వర్గంలో రెండు మున్సిపాలిటీలు ఏర్పాటు చేసి నియోజకవర్గాన్ని దాన్య బండారంగా తయారుచేసి రైతు రాజ్యం తీసుకువచ్చారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు 49700 ఆసరా పెన్షన్లు,12000 మందికి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్,8745 మందికి కేసీఆర్ కిట్లు, 9 గురుకులాల ఏర్పాటు,రూ. 2000 కోట్లతో మూడు జాతీయ రహదారుల నిర్మాణం, 44 కోట్లతో తుంగతుర్తి లో వంద పడకల హాస్పిటల్ మంజూరు,133/11 కె.వి రెండు సబ్ స్టేషన్లు,33/11 9 సబ్‌స్టేషన్ల నిర్మాణం, తిరుమలగిరి మండలంలో 2500 కుటుంబాలకు దళిత బంధు, మిషన్ కాకతీయ పథకం ద్వారా నాలుగో విడతల్లో 478 చెరువులు, కుంటలను 199 కోట్లతో పూడిక అలుగుకట్టల మరమ్మతులు, రూ.77 కోట్లతో ఆరు చెక్ డ్యాముల నిర్మాణం, నియోజకవర్గంలో 52 పల్లె దావకానలు,1601 మందికి 68 కోట్లతో సీఎంఆర్‌ఎఫ్ ఆర్థిక సహాయం, పల్లె పట్టణ ప్రగతి ద్వారా పచ్చని చెట్లు ప్రగతివనాలు, గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, బీటీ రోడ్లు, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం ఇలా సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి సంక్షేమానికి నియోజకవర్గంలో పెద్దపీట వేశారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి స్థిరీకరణ కోసం ప్రజలు మళ్లీ గాదరే కావాలంటున్నారన్నారు. ప్రజల మనిషిని మరోసారి గెలిపించుకోవడానికి నియోజకవర్గ ప్రజలు అందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

పొత్తులు పొసిగేనా!

- మునుగోడు పీఠముడి ఎప్పటికీ వీడేనో!
- కలవర పడుతున్న కార్యకర్తలు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ వామపక్షాలకు ఒత్తులు పొసిగేనా! అంటూ ఆ పార్టీల కార్యకర్తలు లోలోన కలవర పడుతున్నారు. రాష్ట్రంలో ఎన్నికల హామీలను విస్మరించిన బిఆర్ఎస్‌ను గద్దె దింపేందుకు కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు ఉభయ కమ్యూనిస్టులు పొత్తు కుదరాలని భావిస్తుండగా మునుగోడులో కాంగ్రెస్ శ్రేణులు పొత్తు కుదరకపోతేనే బాగుంటుందనే ధోరణితో ఉన్నట్లు తెలుస్తుంది. సాధారణ ఎన్నికల సమయం ముంచుకొస్తుండడంతో మునుగోడు స్థానంపై నెలకొన్న పీఠముడి వీడడం లేదు. కాంగ్రెస్ ప్రకటించిన మొదటి విడత అభ్యర్థుల జాబితా ప్రకటనలో మునుగోడు లేకపోవడం కార్యకర్తలను మరింత కలవరానికి గురిచేస్తుంది. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు ఉత్కంఠానికి గురవుతున్నారు. దేశంలోని మతోన్మాద బిజెపిని గద్దె దింపేందుకు ఏర్పాటైన ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ తొ కలిసి పని చేయాలని ఉభయ కమ్యూనిస్టు పార్టీలు నిశ్చయించుకున్న సంగతి పాఠకులకు విధితమే.రాష్ట్రంలోనూ కాంగ్రెస్ తో కలిసి పని చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి.జాతీయస్థాయిలో కాంగ్రెస్ కమ్యూనిస్టు నాయకులకు చర్చలు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో సీపీఐ(ఎం) ప్రభావితం చేయగలిగిన మిర్యాలగూడెం, భద్రాచలం, పాలేరు, మధిర, ఇబ్రహీంపట్నం 5 స్థానాల్లో పోటీ చేస్తామని, సీపీఐ ప్రభావితం చేయగలిగిన మునుగోడు, కొత్తగూడెం, హుస్నాబాద్, వైరా 4 స్థానాల్లో పోటీ చేస్తుందని చర్చల సందర్భంగా కాంగ్రెస్ తో కమ్యూనిస్టు నాయకులు కోరినట్లు తెలుస్తుంది.కాంగ్రెస్ అధిష్టానం చెరో రెండు స్థానాలు కేటాయిస్తామని అందుకు అంగీకరించాలని సూచించినట్లు ప్రచారం జరుగుతుంది.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిపిఐ మునుగోడును,సిపిఐ(ఎం) మిర్యాలగూడను ఎట్టి పరిస్థితుల్లో వదులుకోరనే మరో చర్చ జరుగుతుంది.ఎవరికి వారు సీట్లపై పట్టు వీడకపోవడం వల్లనే కాంగ్రెస్,కమ్యూనిస్టు పార్టీల మధ్య ఎన్నికల పొత్తుల్లో కొంత ప్రతిష్టంభన కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. దీంతో మునుగోడుపై పీఠముడి వీడడం లేదు.పొత్తు కుదరకపోతే ఎక్కువ స్థానాల్లో పోటీ చేసేందుకు కమ్యూనిస్టు నాయకులు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.దీనితో కాంగ్రెస్,కమ్యూనిస్టు పార్టీల నాయకుల మధ్య ఆందోళనకరమైన వాతావరణం నెలకొన్నది.పొత్తులు ఫలిస్తాయా లేక ఎవరికివారు పోటీ లు చేయాల్సి వస్తుందా? అనే టెన్షన్ వాతావరణం నెలకొన్నది.గత 20 ఏళ్ల క్రితం కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల పొత్తుల ఫలితంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.మరో మారు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే కమ్యూనిస్టులతో ఎన్నికల అవగాహన అవసరమని కాంగ్రెస్ కేంద్ర అధిష్టానం రాష్ట్ర నాయకత్వానికి సూచించినట్లు తెలుస్తుంది. దీంతో ఇరు పార్టీల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి.పొత్తు కుదరకపోతే మునుగోడులో సిపిఐ పార్టీకి చెందిన నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి స్వతంత్ర అభ్యర్థిగా భరిలో ఉంటానని బహాటకంగానే చెప్తున్నారు. మనవారు నుంచి కాంగ్రెస్ కు చెందిన పిసిసి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డిని పోటీలో ఉంటానంటున్నారు. ఆయన ప్రచార రథాలను సైతం సిద్ధం చేసి ఉంచుకున్నారు.పోత్తులు పొసిగినా ఓటు బదిలీ జరిగేనా అనే సందేహాల్లో ఆయా పార్టీలు ఉన్నట్లు తెలుస్తుంది.పొత్తులు పొసుగకపోతే ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్న కమ్యూనిస్టు కాంగ్రెస్ పార్టీలు ఎవరికివారుగా స్నేహపూర్వక పోటీలో నిలుస్తారా? అనే విషయం త్వరలోనే తెలిసే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఏదేమైనా ప్రజల ఉత్కంఠకు త్వరలోనే తెర దింపాలని కోరుతున్నారు.



ఆరుగురికి టికెట్ ప్రకటన

- మిగిలిన వారికి రెండో విడతలో ఖరారు
- కాంగ్రెస్ క్యాడర్‌లో టెన్షన్.. టెన్షన్..
- తుంగతుర్తి సీటుపై కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ఆదివారం అధిష్టానం ప్రకటించింది. మొత్తం 55 మంది పేర్లతో మొదటి విడత ప్రకటించగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరుగురు పేర్లు ప్రకటన అయింది. నవతెలంగాణ చెప్పిన మాదిరిగానే ఆ ఆరు నియోజకవర్గాల్లో అభ్యర్థుల పేర్లను ఖరారు చేసి ప్రకటించారు. ప్రధానంగా పోటీలేని సీనియర్ నాయకులు ఉన్న నియోజకవర్గాలను ప్రకటించారు. మిగిలిన నియోజకవర్గం అభ్యర్థుల పేర్లను మరో రెండు మూడు రోజుల్లో ప్రకటించేందుకు అధిష్టానం కసరత్తు చేస్తుంది. పేర్లు ఖరారైన నియోజకవర్గాలలో కాంగ్రెస్ క్యాడర్ సంబరాలు చేసుకోగా పేర్లు ఖరారు కానీ నియోజవర్గాల కార్యకర్తలల్లో టెన్షన్ టెన్షన్ నెలకొంది.

కాంగ్రెస్ అభ్యర్థులు వీరే..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ తరపున పోటీ చేసే అభ్యర్థులను అధిష్టానం ప్రకటించింది. ఉమ్మడి జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా అందులో ఆరు నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఇందులో కుందూరు జైవీర్‌రెడ్డి(నాగార్జునసాగర్), పద్మావతిరెడ్డి(కోదాడ), ఉత్తంకుమార్‌రెడ్డి (హుజూర్‌నగర్) వేముల వీరేశం(నకిరేకల్), బీర్ల ఐలయ్య (ఆలేరు) ఉన్నారు. ఒకే కుటుంబం నుండి పద్మావతి రెడ్డి ఉత్తమకుమార్‌రెడ్డిలకు రెండు టికెట్లు దక్కాయి. భువనగిరి సూర్యాపేట తుంగతుర్తి మిర్యాలగూడ దేవరకొండ మునుగోడు స్థానాల నుండి అభ్యర్థులను ఖరారు చేయనున్నారు. ఈనెల 18 లేదా 19 తేదీల్లో ప్రకటించే రెండో విడత జాబితాలో ఎవరి పేరు ప్రకటన అవుతుందోనని కార్యకర్తలలో టెన్షన్ నెలకొంది. మిర్యాలగూడ స్థానాన్ని పొత్తులో భాగంగా సీపీఐ(ఎం)కు కేటాయించే అవకాశం ఉంది.

కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు

భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్టానం మొదటి విడత అభ్యర్థుల పేర్లు ప్రకటించిన తర్వాత మీడియాతో మాట్లాడారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి స్థానం నుండి కృష్ణవేణి అనే మహిళ టికెట్ ఆశిస్తుందని ఆమెకు టికెట్ ఇవ్వకపోతే తన నల్లగొండ టికెట్‌ను ఆమెకు ఇచ్చి గెలిపిస్తానని కీలక వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆయన వ్యాఖ్యలు చర్చానీయాశంగా మారాయి. టికెట్ రానివారు అధైర్య పడొద్దని, భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని చెప్పారు.

బీఆర్ఎస్,కాంగ్రెస్‌లలో పోటాపోటీ చేరికలు

- ఇటునుండి అటు, అటునుండి ఇటు మొదలైన కప్పదాట్లు
- రఘు,శ్రీలతారెడ్డిలు పోటీకి సిద్ధం

నవతెలంగాణ-మఠంపల్లి

శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించగానే చోటామోటా నాయకులు పార్టీలు మారుతున్నారు. బీఆర్ఎస్,కాంగ్రెస్ పోటీలు పడి పార్టీల్లో చేర్చుకుంటున్నాయి.ఇటు నాయకుడు అటు,అటు నాయకుడు ఇటు మారిపోతున్నారు.నియోజకవర్గ కొంతకాలంగా ఓజో ఫౌండేషన్ పేరుతో పిల్లుట్ల రఘు, ఇటీవల బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన నేరేడుచర్ల మున్సిపల్ వైస్‌చైర్మెన్ శ్రీలతరెడ్డిలు సైతం పోటీకి సిద్ధమవుతున్నారని, ఈనేపథ్యంలో అధికార,ప్రతిపక్ష పార్టీ గట్టి పోటీని ఎదుర్కోవాల్సి ఉంటుందని హాలో రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు.ఉపఎన్నికల్లో శానంపూడి సైదిరెడ్డి గెలిచిన తర్వాత నియోజకవర్గంలో వందలాది మంది కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ గూటికి చేరారు. ఉత్తంకుమార్‌రెడ్డి ఎంపీగా ఉండడంతో చాలామంది కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు సైతం స్థానికంగా తమపనులు కావట్లేదని బీఆర్ఎస్‌లోకి వెళ్లారు.కర్నాటక ఎన్నికల తర్వాత అక్కడ కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో తెలంగాణ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీకి హైప్ రావడం,ఎమ్మెల్యేగా ఉత్తంకుమార్ రెడ్డి పోటీ చేయనుండడంతో కాంగ్రెస్ నుండి వెళ్లిన కొందరు తిరిగి కాంగ్రెస్‌లో చేరేతున్నారు.అందులో భాగంగానే ఇప్పటికే నేరేడుచర్ల మండలంలోని కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరి గతంలోమండల పార్టీ అధ్యక్షునిగా పనిచేసిన కొంజేటి జ్యోతిబాబు, కొంతం సత్యనారాయణరెడ్డి వంటి వారు కాంగ్రెస్‌లో చేరారు.మఠంపల్లి మండలంలోని బక్కమంతులగూడెం ఎంపీటీసీ కుమారుడు గ్రామంలో బలమున్న నాయకుడు భాస్కర్‌రెడ్డి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో 200 కుటుంబాలతో చేరారు.ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సైతం రోజూ పార్టీలో చేర్చుకుంటూ గ్రామాల్లో తిరుగుతూ పట్టు కోల్పోకుండా ప్రయత్నాలు చేస్తున్నారు.షర్మిల పార్టీ నాయకుడు జేవీఆర్‌ను బీఆర్ఎస్‌లో చేర్చుకోవడంతో ఒక బలమైన సామాజిక వర్గం నాయకుని చేర్చుకున్నట్లైంది.నియోజకవర్గంలో అనేకమంది నాయకులు కార్యకర్తలు అటు,ఇటు పార్టీలు మారే అవకాశం ఉందన్న పుకార్లు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో రెండేండ్ల నుండి ఓజో ఫౌండేషన్ పేరుతో మఠంపల్లి మండలానికి చెందిన పిల్లట్ల రఘు తన ఫౌండేషన్ ద్వారా స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ గుళ్ళకు, పాఠశాలలకు,ఆపదలో ఉన్న వారికి, మరణించిన పేదలకు ఆర్థికసాయం అందిస్తూ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారు.కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు పెట్టుకున్నారు.ఉత్తమ్ పోటీలో ఉండడంతో అతనికి టికెట్ ఇవ్వలేదు.ఇండిపెండెంట్ లేక ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు.నేరేడుచర్ల మున్సిపాలిటీ వైస్‌చైర్మెన్ ఎమ్మెల్యే అనుచరురాలు శ్రీలతరెడ్డి ఇటీవల ఆపార్టీకి రాజీనామా చేశారు. బీజేపీలో చేరి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు ప్రచారం సాగుతుంది.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎలాగైనా పట్టుసాధించి గెలిచి గతవైభవాన్ని చాటుకోవాలని చూస్తున్నారు.ఎమ్మెల్యే సైదిరెడ్డి గెలిచిన మూడేండ్లలోనే గతంలో చేయనంత అభివృద్ధి రూ.3750 కోట్ల పైన నిధులుతెచ్చి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని,యువత, అన్ని వర్గాల ప్రజలు తనకే ఓటేస్తారని తిరిగి తనదే విజయం దీమాగా ఉన్నారు.

నేడు 300 మందితో కాంగ్రెస్‌లో చేరనున్న రమేశ్



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని కొత్తలూరు గ్రామానికి చెందిన కొట్టె రమేష్ నేడు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి సమక్షంలో నేడు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఆదివారం మండలంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 ఎన్నికల్లో నోముల నరసింహ్మయ్య గెలవాలని పాదయాత్ర చేపట్టామని, ఆయన మరనానంతరం నోముల భగత్ గెలిచినారెండేళ్లుగా మాకు ఎలాంటి గుర్తింపు ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని సార్లు విన్నవించినా లెక్క చేయడం లేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందపరిచిన హామీలకు ఆకర్శితులమై దాదాపు 300 మందితో భారీ స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

'ప్రజల అవసరాలు తీర్చేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో



నవతెలంగాణ-దేవరకొండ

రాష్ట్ర ప్రగతికి తోడ్పడేలా, ప్రజల అవసరాలు తీర్చేలా బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ఉందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రకటించిన సందర్భంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, కుంభం నరేష్, పొట్ట మధు,ఇలియస్ పటేల్, సత్తార్, అడరపు హరికృష్ణ, ముదిగొండ హరిదాస్, ఎర్ర విజయ్, నేనావత్ నాగార్జున్, నజీర్,లెండల లక్ష్మీకాంత్, జమీర్, గుండాల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ర్యాలీ

నవతెలంగాణ-హాలియా

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టను నిరసిస్తూ హాలియాలో అఖిల పక్షం ఆధ్వర్యంలో చంద్రబాబు అభిమానులు ఆదివారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముప్పా అరుణ్ కుమార్ మాట్లాడారు. అంతకు ముందు రామాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్, సాగర్ రోడ్డుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చేకూరి హనుమంతరావు, కౌన్సిలర్లు వర్ర వెంకట్రెడ్డి అన్నెపాక శ్రీనివాస్, చెన్ను దానిమిక్, రావిళ్ల చెన్నయ్య మధుబాబు, బందిలీ వెదసైదులు, టౌన్ అధ్యక్షులు రామస్వామి, నర్సింహారెడ్డి వెంకన్న, ముత్యంరెడ్డి, నర్సింహారావు, మద్దుకూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలు మెచ్చిన పరిపాలన కేసీఆర్‌ది'



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ది ప్రజలు మెచ్చిన పరిపాలనాని బీఆర్ఎస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు ఆర్.దసురునాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద బాణసంచా కలసి సీఎం కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎలిమినేటి సాయి, మాజీ సర్పంచ్ రమావత్ శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ శంకర్‌నాయక్, పాండునాయక్, బాలునాయక్, కోడిదాల వెంకటయ్య, పంగలాలయ్య మేదరి శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ కాంగ్రెస్‌కు షాకిచ్చిన ఎంపీపీ

- గులాబీ గూటిలో చేరిక

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ నియోజకవర్గంలో ఉన్న ఒకే ఒక్క కాంగ్రెస్ ఎంపీపీ మనిమిద్దె సుమన్ ఆ పార్టీకి షాక్ ఇచ్చి ఆదివారం కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరుడుగా సుమన్ మండలంలో కీలక నేతగా ఎదిగాడు. ఆయన కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో కాంగ్రెస్‌కు నష్టం కలిగే అవకాశం ఉంది. నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కొంతకాలంగా సన్నిహితంగా ఉన్న సుమన్ బీఆర్ఎస్‌లో చేరడంతో చర్చనీయాంశంగా మారింది.

వీరేశం పేరు ప్రకటించడం పట్ల హర్షం



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వేముల వీరేశం పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడం పట్ల ఆదివారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా జలంధర్‌రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంటు కార్యదర్శి గుండ్లపల్లి యాదగిరి తదితరులు పూల బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.